




www.aksharamtelugudaily.com

# సుఖం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 27 ఏప్రిల్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 40 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## రెస్క్యూ అపరేషన్ కు తాత్కాలిక బ్రేక్

సాంకేతిక కమిటీ సూచన మేరకు తాత్కాలిక బ్రేక్
ఫిబ్రవరి 22న దుర్ఘటన
ప్రమాదంలో చిక్కుకుంది ఎనిమిది మంది
ఇద్దరి మృతదేహాలు లభ్యం



# పాతతరం ముగిసింది..
# యువతరం రావాలి

## రాహుల్ గాంధీ పిలుపు



**హైదరాబాద్, ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్)**
పాతతరం రాజకీయం అంతరించిపోయింది. ఇప్పుడంతా యంగ్ అండ్ న్యూ పాలిటిక్స్ నడుస్తున్నాయి.. యువత రాజకీయాల్లోకి రావాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. ఇవాళ హైదరాబాద్ లోని నోవాటెల్ లో జరుగుతున్న భారత్ సమ్మిట్ లో పాల్గొన్న రాహుల్ గాంధీ దేశ రాజకీయాలు, ప్రజాస్వామ్యం, దేశం, ప్రజల పట్ల కాంగ్రెస్ పార్టీకున్న ప్రేమ, ప్రజలకు ఏం చేయాలని పార్టీ అనుకుంటుందో వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాస్వామ్య రాజకీయాల్లో చాలా మార్పులొచ్చాయి. గడిచిన పదేళ్లలో దేశంలో ఏం జరిగిందో అందరికీ తెలుసు.. ప్రభుత్వ పాలసీలపై లోతుగా చర్చించాల్సి ఉందన్నారు. చట్టసభల్లో విపక్షాలకు మాట్లాడే అవకాశం కూడా రావడం లేదన్నారు. విపక్షాలు తమ గొంతు వినిపించేందుకు కొత్త వేదికలు వెతుక్కోవాల్సి వస్తుందన్నారు రాహుల్ గాంధీ. పాతతరం రాజకీయం అంతరించి పోయింది.

# ప్రజల మాటే మా పాలనకు బాట

## సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్)**
ప్రజల మాటే మా పాలనకు బాట అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించామని, దావోస్ నుంచి లక్ష కోట్ల పెట్టుబడులు తెచ్చామని, మహిళలను కోటీశ్వరులను చేయడమే అజెండాగా పెట్టుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని హెచ్?ఐసీసీలో జరుగుతున్న భారత్ సమ్మిట్?లో సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ప్రజలు తమ ప్రభుత్వంపై చాలా ఆశలు పెట్టుకున్నారని, సమాజంలో అన్ని వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకెళుతుందని సీఎం చెప్పారు.



# సరిహద్దు.. ఉద్రిక్తం

### కాల్పుల విరమణను ఉల్లంఘిస్తున్న పాక్
### హెచ్చరికలు లేకుండానే కాల్పులు
### దీటుగా బదులిస్తున్న భారత సైన్యం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్)**
పహల్గాం ఉగ్రదాడి అనంతర పరిణామాలతో భారత్– పాక్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పాక్ సైన్యం కాల్పుల విరమణను ఉల్లంఘించి విచ్చలవిడిగా కాల్పులకు తెగబడుతుండటం, ప్రతిగా కాల్పులతో భారత దళాలు దీటుగా సమాధానం ఇస్తుండటంతో.. ఎప్పుడేం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది. సరిహద్దులకు సమీపంలోని గ్రామాల ప్రజలు ముందు జాగ్రత్త చర్యగా బంకర్లలోకి వెళ్లి తలదాచుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మరోవైపు ఉగ్రవాదుల జాడ కోసం భద్రతా బలగాలు వివిధ ప్రాంతాలు జల్లెడ పడుతున్నాయి. ఉగ్రవాదుల ఇళ్ల కూల్చివేత కొనసాగుతోంది.

విచ్చలవిడిగా పాక్ సైన్యం కాల్పులు..


పాక్ సైన్యం నియంత్రణ రేఖ (ఎల్‌వోసీ) పొడవునా ఉన్న ఔట్‌పోస్టుల నుంచి ఎలాంటి హెచ్చరికలూ లేకుండానే.. కాల్పులు జరుపుతోందని రక్షణ వర్గాలు వెల్లడించాయి. పహల్‌గామ్ ఘటన



# తటస్థ విచారణకు సిద్ధం

### విశ్వసనీయ దర్యాప్తులో మేం పాలు పంచుకుంటాం
### పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్)**
పహల్గాంలో ఇటీవల జరిగిన ఉగ్ర మారణకాండపై పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా స్పందించారు. ఈ ఘటనపై తటస్థ విచారణకు తాము సిద్ధమేనని తెలిపారు. విశ్వసనీయ దర్యాప్తులో పాలు పంచుకుంటామని చెప్పారు. శనివారం.. పాకిస్థాన్‌లోని ఖైబర్–పఖ్తున్‌ఖ్వాలోని మిలిటరీ అకాడమీలో జరిగిన గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో షెహ్‌బాజ్ పాల్గొన్నారు. “పహల్గాంలో ఇటీవల జరిగిన విషాదకర ఘటనతో మన దేశం మరోసారి నిందలు మోయాల్సి వచ్చింది. ఈ నిందలను శాశ్వతంగా అరికట్టాలి.




# ఎస్సీ వర్గీకరణ చట్టం చెల్లదు

### హైకోర్టులో మరో 2 పిటిషన్లు



**హైదరాబాద్, ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం నోటిపై చేసిన ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో మరో రెండు పిటిషన్‌లు దాఖలయ్యాయి. సుప్రీంకోర్టు సూచించిన విధంగా సంపన్న శ్రేణి నిబంధనను అమలు చేయలేదని పేర్కొంటూ ఇప్పటికే పిటిషన్ దాఖలయింది. దానికి తోడుగా.. చట్టబద్ధమైన డేటా ఏదీ లేకుండా ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా చేపట్టిన వర్గీకరణ చెల్లదని పేర్కొంటూ మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య, ఎస్సీ ఐక్య వేదిక ఉపాధ్యక్షుడు గడ్డం శంకర్ రెండు వేర్వేరు పిటిషన్‌లు దాఖలు చేశారు. దీనిపై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్, జస్టిస్ రేణుక ధర్మాసనం

# భద్రతకు ఒక నోడల్ ఏజెన్సీ అవసరం

### హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్)**
ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యాన్నివ్వాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. ప్రమాదాల నివారణకు విద్యుత్, ఫైర్, ఇండస్ట్రీ ఇలా ఎవరికి వారు కాకుండా.. ఇందుకు ఉద్దేశించిన వ్యవస్థలన్నీ ఒక ప్లాట్‌ఫామ్‌పైకి వచ్చి పని చేయాల్సినవసరం ఉందన్నారు. ఎలక్ట్రికల్ సేఫ్టీ ఇన్ బిల్డింగ్స్‌అనే అంశంపై ఈరోజు (శనివారం) హైడ్రా కార్యలయంలో జరిగిన సదస్సులో ఏవీ రంగనాథ్ మాట్లాడారు.




# లిక్కర్ అమ్మిన కవిత.. రాహుల్ ను విమర్శించడమా

### టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్)**
రాహుల్ గాంధీపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ హయాంలో హైదరాబాద్ భూముల అమ్మకాల లెక్కలపై మాట్లాడాలన్నారు. లిక్కర్ వ్యాపారం చేసిన కవిత.. రాహుల్ పై మాట్లాడటం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఇవాళ గాందీభవన్ లో మీడియాతో మాట్లాడుతూ%ౌ% 'కవిత వాళ్ల



## తమిళనాడులో బాణసంచా పేలి
# ఏడుగురి మృతి



చెన్నై, ఏప్రిల్ 26: బాణసంచా కర్మాగారంలో, ఆలయ రథోత్సవం సందర్భంగా జరిగిన బాణసంచా పేలుడు ఘటనల్లో ఏడుగురు దుర్మరణం చెందారు. తమిళనా డులోని విరుదునగర్, సేలం జిల్లాల్లో ఈ ప్రమాదాలు సంభవించాయి. మృతుల్లో ఇద్దరు బాలురు, నలుగురు మహిళలు ఉన్నారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం విరుదునగర్ జిల్లా శివకాశిలోని ఓ బాణసంచా కర్మాగారంలో కార్మికులు రసాయనాల మిశ్రమాన్ని సిద్ధం చేస్తుండగా హఠాత్తుగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ముగ్గురు మహిళలు మరణించగా, మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. శుక్రవారం రాత్రి సేలం జిల్లా కంచనాయకన్‌పట్టి గ్రామంలో

# ప్రజల మాటే మా పాలనకు బాట

దేశంలో అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, రైతులకు సుమారు రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ గుర్తుచేశారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, రైతు భరోసా కింద రైతులకు ఎకరానికి రూ.12 వేలు ఇస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు.

నిరుద్యోగులకు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని, యువత కోసం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ సీఎం రేవంత్ రెడ్డి భారత్ సమ్మిట్?లో ప్రస్తావించారు. దక్షిణ కొరియా, దావోస్?లో పర్యటించి పెట్టుబడులను ఆకర్షించామని, రాజీవ్ యువ వికాసం కార్యక్రమంతో యువతకు ఉపాధి కల్పించబోతున్నామని సీఎం రేవంత్ వివరించారు. పారిశ్రామికవేత్తలతో పోటీ పడేలా తెలంగాణ మహిళలకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు కల్పిస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని, దేశానికే రోల్ మోడల్?గా నిలిచే కులగణన చేపట్టామని సీఎం తెలిపారు.

భారత్ సమ్మిట్?లో సీఎం రేవంత్ స్పీచ్ హైలైట్స్:

పదేండ్లలో తెలంగాణ ప్రజల కల నెరవేరలేదు
ప్రజల ఇష్టం ప్రకారం మా ప్రభుత్వం నడుస్తోంది
రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం
ఇది ఇండియాలో అతిపెద్ద రుణమాఫీ
రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం
సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తున్నాం
పంటలకు గిట్టుబాటు ధర ఇస్తున్నాం
సన్నవడ్లకు బోనస్ కూడా ఇస్తున్నాం
పదేండ్లల్లో నిరుద్యోగులను బీఆర్ఎస్ మోసం చేసింది
మేము వచ్చాక ఏడాదిలోనే 57 వేల ఉద్యోగాలిచ్చాం
ఇటీవల పెట్టుబడులతో 2 లక్షల ఉద్యోగాలు సాధించాం
సెల్ఫ్ హెల్త్ గ్రూపులను బలోపేతం చేస్తున్నాం
కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయబోతున్నాం
మొదటి ఏడాదిలో రూ.22 వేల కోట్ల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాం
ఫ్రీ బస్సు స్కీంకు రూ.500 వేల కోట్లు ఖర్చు చేశాం
రాజీవ్ ఆరోగ్య శ్రీ మా పథకాల్లో మరో అద్భుతమైన పథకం
పేదలకు కార్పొరేట్ వైద్యం కోసం రూ.10 లక్షలు ఇస్తున్నాం
అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం
రాష్ట్రంలో ప్రతి ఒక్కరి సమస్య వింటున్నాం
దీని కోసం ప్రజావాణిని నిర్వహిస్తున్నాం
మేము ఇటీవలే ఎస్సీ వర్గీకరణ చేశాం
థర్డ్ జెండర్?ను పోలీస్ శాఖలో రిక్రూట్ చేసుకున్నాం
తలసరి ఆదాయంలో మేము టాప్?లో ఉన్నాం

# సరిహద్దు.. ఉద్రిక్తం

తర్వాత ఈ నెల 24న రాత్రి తొలిసారిగా పాక్ సైన్యం కాల్పుల విరమణను ఉల్లంఘించిందని.. తర్వాత అడపాదడపా కాల్పులు జరుపుతూనే ఉందని, శుక్రవారం రాత్రంతా కూడా ఇది కొనసాగిందని తెలిపాయి. పాక్ సైన్యం కాల్పుల విరమణను ఉల్లంఘించిన సమయంలో.. తలదాచుకునేందుకు భారత ప్రభుత్వం సరిహద్దు గ్రామాల్లో 18 వేలకుపైగా వ్యక్తిగత, సామూహిక బంకర్లను నిర్మించింది. కొన్నేళ్లుగా సరిహద్దుల వెంట కాల్పుల ఘటనలు లేకపోవడంతో వాటిని వినియోగించలేదు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులు, పాక్ దళాల కాల్పుల నేపథ్యంలో... ఆ బంకర్లను శుభ్రం చేసి, తలదాచుకునేందుకు సిద్ధం చేసుకుంటున్నారు. "ఎప్పుడేం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. అందుకే అండర్‌గ్రౌండ్ బంకర్లను సిద్ధం చేసి పెట్టుకుంటున్నాం. మా గ్రామంలో గోధుమ పండిస్తున్నాం. దిగుబడి రావడానికి ఇంకా కొన్ని రోజులు పడుతుంది. అయినా ముందే పంట కోతలు చేపడుతున్నారు. మగవాళ్లంతా ఆ పనుల్లో ఉంటే.. ఆడవాళ్లంతా బంకర్లను శుభ్రం చేసే పనుల్లో ఉన్నారు" అని ఆర్ఎస్ పుర సెక్టార్‌లోని ట్రెవా గ్రామ మాజీ సర్పంచ్ బల్బీర్ కౌర్ చెప్పారు.

మరో ముగ్గురు ఉగ్రవాదుల ఇళ్ల కూల్చివేత

ఉగ్రవాద నిర్మూలన దిశగా కీలక చర్యలు చేపట్టిన ప్రభుత్వం.. ఉగ్రవాదుల ఇళ్ల కూల్చివేతను కొనసాగిస్తోంది. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన ఆసిఫ్ షేక్, ఆదిల్ తోకర్‌ల ఇళ్లను శుక్రవారం పేల్చేసిన భద్రతా బలగాలు.. శనివారం మరో ముగ్గురు ఉగ్రవాదులు అహ్సాన్ షేక్, షాహిద్ కుట్టీ, జాహిద్ అహ్మద్‌ల ఇళ్లను కూల్చేశాయి. ఇందులో పుల్వామాకు చెందిన లష్కరే తాయిబా ఉగ్రవాది అహ్సాన్‌కుపహల్గాం దాడితో సంబంధం ఉన్నట్టు గుర్తించారు. ఇక, షోపియాన్ ప్రాంతానికి చెందిన షాహిద్, కుల్గాంకు చెందిన జాహిద్ ఇద్దరూ గత మూడు, నాలుగేళ్లుగా దేశద్రోహ చర్యల్లో పాలుపంచుకుంటున్నట్టు తేల్చారు. దీనిపై జమ్మూకశ్మీర్ సీనియర్ అధికారి ఒకరు స్పందిస్తూ.. "స్థానికులు పాక్ ఉగ్రవాదులకు సాయం చేయడం, ఉగ్రవాదులుగా మారడాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టక తప్పడం లేదు. ఉగ్రవాదులుగా మారిన వారి కుటుంబాలు కూడా తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని, ప్రభుత్వ పథకాలు, ఉద్యోగాలేవీ అందవని స్థానిక యువతకు స్పష్టం చేస్తున్నాం. ఇళ్ల కూల్చివేత కూడా ఆ దిశగా ఇస్తున్న సంకేతాలే.." అని పేర్కొనడం గమనార్హం. ఇదిలా ఉండగా, పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులను వేటాడేందుకు భద్రతా బలగాలు జమ్మూకశ్మీర్ వ్యాప్తంగా అడుగడుగూ జల్లెడపడుతున్నాయి. ఈ క్రమంలో జమ్మూకశ్మీర్‌లోని కుల్గాం జిల్లా తొకర్‌పొర ప్రాంతంలో ఉగ్రవాదుల అనుచరులు ఇద్దరిని భద్రతా దళాలు గుర్తించి, అదుపులోకి తీసుకున్నాయి. అయితే వారి వివరాలను బయటికి వెల్లడించలేదు. మరోవైపు కుప్వారా జిల్లాలోని సెడోరి నల అటవీ ప్రాంతంలో ఉగ్రవాదుల ఆయుధాల డంప్‌ను జమ్మూకశ్మీర్ పోలీసులు గుర్తించారు.

పహల్గాం కేసు ఎన్ఐఏ చేతికి..

పహల్గాం ఉగ్రదాడి కేసు అధికారికంగా జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) పరిధిలోకి వెళ్లింది. ఘటన జరిగిన వెంటనే జమ్మూకశ్మీర్ స్థానిక పోలీసులు ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఘటన వివరాలు, పూర్వాపరాలను సేకరించి కేసు డైరీని సిద్ధం చేశారు. తాజా వీటన్నింటినీ అధికారికంగా ఎన్ఐఏకు అప్పగించారు. నిజానికి దేశంలో ఉగ్రవాద కేసుల దర్యాప్తు ఎన్ఐఏ ఆధ్వర్యంలోనే సాగుతుంది. పహల్గాం ఉగ్రదాడికి సంబంధించి కూడా ఎన్ఐఏ అధికారులు ఇప్పటికే చర్యలు చేపట్టారు. శనివారం ఒడిశాలోని ఇషాని గ్రామానికి చేరుకుని.. ఉగ్రదాడిలో మృతి చెందిన ప్రశాంత్ సత్పతి భార్య ప్రియదర్శిని నుంచి వాంగ్మూలం తీసుకున్నారు. కోల్‌కతాకు చెందిన ఇద్దరు మృతుల కుటుంబ సభ్యులను కూడా కలసి వాంగ్మూలాలు నమోదు చేశారు.

గొంతు కోస్తాం.. పాక్ ఆర్మీ అధికారి హెచ్చరిక సంజ్ఞ!

పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ లండన్‌లోని పాకిస్థాన్ హైకమిషన్ ఎదుట నిరసన తెలుపుతున్న భారతీయులకు పాక్ ఆర్మీ అధికారి చేసిన హెచ్చరిక సంజ్ఞ కలకలం రేపుతోంది. భారత సంతతివారితోపాటు ఇజ్రాయెలీలు కూడా ఈ నిరసనలో పాల్గొన్నారు. పాక్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సమయంలో పాక్ హైకమిషన్‌లో సైనిక, వైమానిక దళాల సలహాదారుగా ఉన్న కల్నల్ తైమూర్ రాహత్ బాల్కనీలోకి వచ్చారు. 2019 భారత యుద్ధవిమానం కూలిపోయి.. ఎల్‌వోసీ అవతల పాకిస్థాన్‌కు చిక్కిన ఎయిర్‌ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ అభినందన్ చిత్రాన్ని పట్టుకుని రెచ్చగొట్టేలా వ్యవహరించారు. నిరసనకారులకు వేలు చూపిస్తూ.. గొంతు కోస్తామన్నట్టుగా సంజ్ఞ చేశారు. అంతేకాదు నిరసనకారుల నినాదాలు వినిపించకుండా లౌడ్ స్పీకర్లు పెట్టి పెద్ద ధ్వనితో పాకిస్థాన్ దేశభక్తి గీతాలను ప్లే చేశారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# భద్రతకు ఒక నోడల్ ఏజెన్సీ అవసరం

విద్యుత్ వినియోగంలో ఉన్న లోపాలవల్లే ఎక్కువ అగ్ని ప్రమాదాలు జరుగుతున్న వేళ.. తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు.. అందరిలో అవగాహన పెంచడం అవసరం ఉందన్నారు.భద్రతకు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకున్నారో లేదో పరిశీలించడానికి సంబంధిత విభాగాలకు చెందిన నిపుణుల బృందంతో ఒక నోడల్ ఏజెన్సీని రూపొందించాలని అభిప్రాయపడ్డారు.విద్యుత్ వైరింగ్, ఎర్తింగ్, నాణ్యమైన ఎలక్ట్రిక్ పరికరాలను వినియోగిస్తున్నారా లేదా అనేది తనిఖీ చేయాల్సినవసరం ఉంది. పరిశ్రమలే కాకుండా అపార్టుమెంట్లు, కార్యాలయాలు, నివాసాలలో కూడా భద్రతా ప్రమాణాలు పాటించేలా ఈ నోడల్ ఏజెన్సీ చూడాలన్నారు.దుర్ఘటన జరిగిన తర్వాత పోస్టుమార్టం చేసేలా కాకుండా.. అందుకు ఆస్కారం లేని విధంగా చర్యలు తీసుకోవాలని.. అందుకే ఈ సదస్సు పెట్టామన్నారు. హైడ్రాకు చెందిన డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్సు విభాగం ఈ సమన్వయాన్ని తీసుకురావాలని సూచించారు.డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాజగోపాల్, బాయిలర్స్ డిపార్టుమెంట్ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ భీమారావు, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ చంద్రశేఖర్, సినర్జీ కన్సల్టెంట్ శ్రీనివాస్, ఎలక్ట్రికల్ కన్సల్టెంట్ కృష్ణ రమేష్ తదితరులు మాట్లాడుతూ.. పరిశ్రమలు, భారీ కట్టడాలు, నివాస సముదాయాల భద్రత విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో వివరించారు.

హైడ్రా ఫైర్ విభాగం అదనపుసంచాలకులు పాపయ్య, ఎస్పీ సుదర్శన్, డిప్యూటీ కలెక్టర్ సుధ, ఆర్ఎఫ్‌వో జయప్రకాశ్, డీఎఫ్‌వోలు యజ్ఞనారాయణ, గౌతం, ఎస్ ఎఫ్‌వోలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రెస్క్యూ ఆపరేషన్‌కు తాత్కాలిక బ్రేక్

అమ్రాబాద్,: ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లో రెస్క్యూ ఆపరేషన్?ను శనివారం నిలిపి వేశారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ఫిబ్రవరి 22న ప్రమాదం జరిగి ఎనిమిది మంది గల్లంతయ్యారు. ప్రమాదం జరిగిన నాటి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఇప్పటి వరకు 63 రోజులుగా అవిశ్రాంతంగా కొనసాగిన రెస్క్యూ ఆపరేషన్‌కు శనివారం నుంచి తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇద్దరి మృతదేహాలను వెలికితీసిన రెస్క్యూ సిబ్బంది, మిగిలిన ఆరుగురి ఆచూకీ కోసం ఆపరేషన్ కొనసాగించారు. అయితే ఇంత వరకు ఆరుగురి ఆచూకీ లభ్యం కాలేదు. టన్నెల్‌లో నిరంతరం పనిచేసిన ఎక్స్‌కవేటర్లు గురువారం బయటకు వచ్చాయి. శిథిలాల తొలగింపు దాదాపు పూర్తయినప్పటికీ, ప్రమాదకరమైన జోన్‌లో మాత్రం ఇంకా తొలగించాల్సి ఉందని అధికారులు తెలిపారు. సాంకేతిక కమిటీ సూచనల మేరకు, సహాయక చర్యలను మూడు నెలల పాటు నిలిపివేశారు.

సాంకేతిక కమిటీ నిర్ణయం

శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలను నిలిపివేయాలని సాంకేతిక కమిటీ నిర్ణయానికి వచ్చింది. టన్నెల్ ఇన్లెట్ వైపు నుండి 13.6 కిలోమీటర్ల తర్వాత ముందుకు వెళ్లడం సురక్షితం కాదని కమిటీ స్పష్టం చేసింది. ఈ మేరకు, గురువారం జలసౌధలో రెవెన్యూ శాఖ (విపత్తులు) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధ్యక్షతన సాంకేతిక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఏపీలోని ఎన్‌డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కమాండెంట్, నేషనల్ జియోఫిజికల్ పరిశోధనా సంస్థ డైరెక్టర్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డిప్యూటీ డైరెక్టర్, నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ భూశాస్త్రవేత్త , బార్డర్ రోడ్ ఆర్గనైజేషన్ (బీఆర్‌వో) నుండి టన్నెల్ నిపుణులు పరీక్షిత్ మెహ్రా పాల్గొన్నారు. వారి సూచనల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నారు

# ఘనంగా శ్రీవారికి వసంతోత్సవ సేవ..

## అంగరంగ వైభవంగా శ్రీనివాసుడికి తీరు వీధి ఉత్సవ సేవ

**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 26**

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శనివారం ఉదయం సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించారు.నేటి ఉదయం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారు బావి నుండి తీసుకువచ్చారు.అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్ప మాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు.మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి దివ్యక్షేత్రంలో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు , పసుపు , సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా జరిపారు.అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులను సమర్పించి,మన్యు సూక్త హెూమాన్ని నిర్వహించారు.విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి, స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశు లైనారు.అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో సుమారుగా 4500 మంది భక్తులు పాల్గొని నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం స్వామివారిని మాడ వీధులలో విహరిస్తూ భక్తుల గోవింద నామాలతో తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివ్వగా, ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులను సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు, చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ, గోపికృష్ణలు తెలిపారు.



### పాతతరం ముగిసింది..

# యువతరం రావాలి

ఇప్పుడంతా యంగ్ అండ్ న్యూ పాలిటిక్స్ నడుస్తున్నాయి. రాజకీయాల్లోకి కొత్త తరం(యువత ) రావాల్సిన అవసరం ఉందన్నారు రాహుల్ గాంధీ.

కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు నాలుగు వేల కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టారు. పాదయాత్ర మొదట్లో నాతో కొద్ది మంది మాత్రమే ఉన్నారు.. రోజులు గడుస్తున్న కొద్దీ నాతో వేలాది మంది నడిచారన్నారు. ప్రజలతో కమ్యూనికేట్ అయ్యేందుకు ప్రయత్నించాను సక్సెస్ అయ్యాను అన్నారు. మేం దేశ ప్రజలకు ప్రేమను పంచేందుకు పాదయాత్రను మొదలు పెట్టాం.. "విద్వేశాల బజారులో ప్రేమ దుకాణం తెరిచామన్నారు" రాహుల్ గాంధీ. దేశంలో మహిళలు ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నారు.. ఇప్పుడు సమస్యల పరిష్కారానికి ప్రజలే మార్గం చూపిస్తున్నారని రాహుల్ గాంధీ అన్నారు. రాజకీయాలు కూడా ప్రజల ఇష్టానుసారంగానే ఉండాలన్నారు.

# తటస్థ విచారణకు సిద్ధం

బాధ్యతాయుతమైన దేశంగా మన పాత్రను కొనసాగించాలి. ఈ క్రమంలో ఎలాంటి తటస్థ, పారదర్శక, విశ్వసనీయ విచారణలోనైనా పాకిస్థాన్ పాలు పంచుకుంటుంది." అని షరీఫ్ తెలిపారు. అంతేకాదు.. ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా దానిని తమ దేశం ఖండిస్తుందని చెప్పారు. అయితే, అదేసమయంలో దేశానికి వ్యతిరేకంగా ఎలాంటి దుస్సాహసం జరిగినా.. పాకిస్థానీ సాయుధ దళాలు దేశ సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించుకునేందుకు సర్వసన్నద్ధంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. "మన దేశ సార్వభౌమత్వంపై ఎన్నటికీ రాజీపడబోం" అని షరీఫ్ చెప్పారు. సింధు నది జలాలపై భారత్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ.. ఇది ఏకపక్ష నిర్ణయమన్నారు. ఇలాంటి నిర్ణయాలు తగవని చెప్పారు. వీటి వల్ల యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారని భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు.

### తమిళనాడులో బాణసంచా పేలి

# ఏడుగురి మృతి

ద్రౌపది అమ్మవారి ఆలయ రథోత్సవం సందర్భంగా మరో ఘటన జరిగింది. కొంతమంది బాణసంచా కాల్చగా, ఆ నిప్పు రవ్వలు ఓ మోటార్ బైక్‌పై ఉంచిన బాణసంచా బస్తాకు అంటుకున్నాయి. ఆ బస్తాలో ఉన్న శక్తిమంతమైన టపాసులు పేలడంతో 11 ఏళ్ల వయసున్న ఇద్దరు చిన్నారులు, ఓ మహిళ సహా నలుగురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టం చెల్లదు

విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున న్యాయవాది డీవీ సీతారామ్మూర్తి వాదిస్తూ ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదికకు చట్టబద్ధత లేదని తెలిపారు. దీనిపై సవివరంగా వాదనలు వినాల్సి ఉందన్న ధర్మాసనం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీచేసింది

# లిక్కర్ అమ్మిన కవిత.. రాహుల్ ను విమర్శించడమా

నాన్న, అన్న హైదరాబాద్ చుట్టూ 10వేల ఎకరాల భూమిని ప్రైవేటు సంస్థలకు అప్పనంగా ఇచ్చారు. ఆమెకు చిత్తశుద్ధి ఉంటే ముందుగా వాటి లెక్కలు బయటకు తీయాలి. లిక్కర్ వ్యాపారం చేసిన ఆమె.. దేశం కోసం శ్రమిస్తున్న రాహుల్ గాంధీని విమర్శిస్తే ప్రజలు హర్షించరు' అని వ్యాఖ్యానించారు.

# విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి



**హైదరాబాద్, ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని, ఉత్తమ ప్రతిభతో గురువులు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను ప్రభుత్వం కల్పిస్తోందని చెప్పారు. శనివారం బేగంపేట టూరిజం ప్లాజాలో ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన 162 మంది మహాత్మాజ్యోతిబా పూలే బీసీ గురుకుల, బీసీ హాస్టళ్ల విద్యార్థులను మంత్రి సన్మానించారు. ఒక్కొక్కరికి రూ.10 వేల నగదు ప్రోత్సాహాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులు భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానానికి ఎదగాలన్న లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు

# కుంట్లూర్‌లో భారీ అగ్ని ప్రమాదం

## 400 గుడిసెలు బుగ్గి.. నిరాశ్రయులైన వేలాదిమంది ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

**రంగారెడ్డి, ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్)**

రంగారెడ్డి జిల్లా కుంట్లూర్ రావినారాయణరెడ్డి కాలనీలో శనివారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. దీని ధాటికి సుమారు 400 గుడిసెలు కాలి బూడిదయ్యాయి. కుంట్లూర్‌లోని భూదాన్ భూమిలో మూడేళ్ల క్రితం సీపీఐ ఆధ్వర్యంలో గుడిసెలు వేశారు. అక్కడ వేలాది మంది నివాసం ఉంటున్నారు. శనివారం మధ్యాహ్నం ఓ గుడిసెలో ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. ఆ ఇంట్లోని గ్యాస్ సిలిండర్ పేలడంతో మంటలు మరింత వ్యాప్తి చెంది పక్కనున్న గుడిసెలకు అంటుకున్నాయి. అలా ఒకదాని తర్వాత మరో దానికి మంటలు అంటుకుని సుమారు 400 గుడిసెలు కాలి బూడిదయ్యాయి.స్థానికుల సమాచారంతో వెంటనే అక్కడకు చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది సుమారు 3 గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. వేసవి కావడంతో మంటలు వేగంగా వ్యాప్తి చెందాయని వారు చెప్పారు. తమవారు చాలా మంది పనులకు వెళ్లడంతో తమకు కనీసం గుడిసెల్లో ఉన్న నిత్యావసర వస్తువులు, దుస్తులు, పిల్లల పుస్తకాలు, వంట సామగ్రితో పాటు ఇతర విలువైన వస్తువులు తీసుకునే సమయం కూడా లేకపోయిందని గుడిసెవాసులు బోరున విలపించారు. తాము సర్వం కోల్పోయి రోడ్డున పడ్డామని ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. కాగా, మంటలను సమీపంలోని 7 వేల గుడిసెలున్న ప్రాంతానికి వ్యాప్తి చెందకుండా సీపీఐ నాయకులు, స్థానికులు జాగ్రత్త పడడంతో మరింత పెద్ద ప్రమాదం తప్పింది. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి ప్రమాద స్థలాన్ని సందర్శించి, బాధితులను పరామర్శించారు. ఈ ప్రమాదంపై తనకు అనుమానాలున్నాయని, అధికారులు విచారణ జరిపి ఇందులో కుట్ర కోణం దాగి ఉంటే వెలికి తీయాలని కోరారు. కాగా, ఎన్ని గుడిసెలు కాలిపోయాయో సర్వే నిర్వహించి, ప్రకృతి వైపరీత్యం కింద బాధితులకు సాయం అందిస్తామని అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ తెలిపారు. ఘటనా స్థలిని రాచకొండ సీపీ సందర్శించారు. ప్రమాద కారణాలపై విచారణ జరిపిస్తామన్నారు.

# సేవా భావమే..డాక్టరేట్ కి బాటలు వేశాయి...

**సేవలు ఫలించి..డాక్టరేట్ వరించి.**
**సేవల ఫలితం..డాక్టరేట్ అందలం..**
**అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ తాళ్లూరి తిరుణ హరిబాబు తెలుగు రాష్ట్రాల్లో అందిస్తున్న సేవలకు అరుదైన గౌరవం.**
**ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమి (ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రిసెర్చ్ యూనివర్సిటీ) చెన్నై ఆధ్వర్యంలో డాక్టరేట్ పురస్కారం అందజేత...**
**తెలుగు రాష్ట్రాల్లో హరిబాబుకి పలువురి ప్రశంసల వర్షం...**
**ఈ స్ఫూర్తి తో సేవలు మరింత విస్తృతం చేస్తానని, తనపై బాధ్యత పెరిగిందని హరిబాబు వెల్లడి.**







**భద్రాద్రి/ కొత్తగుడెం జిల్లా ఏప్రిల్ 26( అక్షరంన్యూస్)**

ఓ సాధారణ నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు పూర్తి చేసుకుని ఇంతింతై వటుడింతై అన్న చందంగా తాను సంపాదించిన దానిలో సమాజ సేవకు ఉపయోగిస్తూ, తనకున్న జ్ఞానాన్ని విద్యార్థులకు ఉచితంగా అందిస్తూ అరుదైన గౌరవం డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు....పాల్వంచ పట్టణంలో అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ తాళ్లూరి తిరుణ హరిబాబు తెలుగు రాష్ట్రాల్లో విద్య, సామాజిక రంగాల్లో అందించిన సేవలకు తమిళనాడు రాష్ట్రం కు చెందిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమి( ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రిసెర్చ్ యూనివర్సిటీ ) ఆధ్వర్యంలో శనివారం డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు. ఇందులో భాగంగా సంస్థ ప్రతినిధులు డాక్టర్ అరుణ్ చిన్న దురయ్, డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ కృష్ణ మూర్తి, డాక్టర్ నరసింహ మూర్తి, డాక్టర్ రవి కుమార్ ల చేతులు మీదుగా డాక్టరేట్ గౌరవం అందుకున్నారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ బాల్యం నుంచి ఎదుర్కొన్న ఒడిదుడుకులను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. చిన్న తనం నుంచి పడ్డ కష్టాలు అతన్ని ఉంటది గౌరవ పురస్కారాన్ని అర్హుడిగా మార్చాయి అన్నారు. అనుకున్నది సాధించడం చదువుకునే వయసు నుంచి అలవాటని, అందుకే విద్యా సంస్థలు స్థాపించి పేద విద్యార్థులకు ఉచితంగా అందుబాటుకి విద్యను తీసుకొచ్చా అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో చదువుకునే విద్యార్థులకు ఆర్థికంగా సహకరిస్తున్నామన్నారు. ఎంబీబీఎస్, బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సులు చదివే విద్యార్థులకు ఫీజు కడుతున్నట్టు గుర్తు చేశారు. గణితంలో స్వయంగా ఇంటర్మీడియెట్ పుస్తకం రచించినట్టు హరిబాబు తెలిపారు. వీటితో పాటు వృద్ధులకు తన వంతుగా దుస్తులు, అన్నదానం ఇతరత్రా సహాయం అందిస్తున్నామన్నారు. గత నాలుగేళ్లుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలో విద్యా, సామాజిక రంగాల్లో సేవలు అందిస్తున్నమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత బాధ్యతగా పనిచేస్తానని తెలిపారు. హరిబాబు డాక్టరేట్ అందుకోవడం పట్ల తెలుగు రాష్ట్రాల్లో పలువురు ప్రముఖులు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## పహల్గాం లో ఉగ్రవాదుల దాడికి నిరసనగా సిరిసిల్లలో కొవ్వొత్తుల ర్యాలీ




**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్):**
జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో ఉగ్రవాదుల దాడిలో 28 మంది మరణించిన వారికి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ సిరిసిల్ల పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి కొవ్వొత్తుల ప్రదర్శనతో ర్యాలీ నిర్వహించి బాధిత కుటుంబాలకు సాంఘిక భావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, సంగీతం శ్రీనివాస్, నాగుల సత్యనారాయణ, వేముల స్వరూప కాముని వనిత, పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్, వార్డు అధ్యక్షులు, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ముర్ల యర్రయ్య రెడ్డి వర్ధంతి .

**ఆదివాసి హక్కుల సాధనకోసం యర్రయ్య రెడ్డి స్ఫూర్తితో ఉద్యమిస్తాం .**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 26/ అక్షరం న్యూస్ :**
మాజీ శాసనసభ్యులు , ఆదివాసీ ఉద్యమనేత , బడుగు , బలహీన వర్గాల ఆశాజ్యోతి అమరజీవి ముర్ల యర్రయ్య రెడ్డి వర్ధంతి స్తానిక పాత మర్కెట్ సెంటర్ నందు ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో భద్రాచలం ఆదివాసి సమితి కార్యదర్శి పాయం రవి వర్మ అధ్యక్షతన జరిగింది . ఈ సందర్బంగా వక్తలు మాట్లాడుతూ ... ఆదివాసి హక్కుల సాధనకోసం యర్రయ్య రెడ్డి స్ఫూర్తితో ఉద్యంమించటమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు . ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో భద్రాచలం శాసనసభ్యులు గా పనిచేసి నిరంతరం ప్రజా సమస్యలపైన తనదయిన గళం విప్పారు అన్నారు . నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసారు అన్నారు . ప్రదానంగా ఆదివాసుల హక్కుల పరిరక్షణకు అనేక ఉద్యమాలు నిర్వహించారు అన్నారు . ఆదిమజాతులకు ప్రాంతీయ స్వపరిపాలన కావాలని ఉద్యమించిన ఏకైక వ్యక్తి ఆయనే అన్నారు . అలాంటి మహనీయులు లేకపోవడం ఆదివాసి ఉద్యమాలకు తీవ్రమైన లోటు అన్నారు . ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆదివాసి సమితి అద్యక్షులు పునేం కృష్ణదొర , ఆదివాసి గిరిజన సంఘం అధ్యక్షులు కుంజా శ్రీను , ఆదివాసి కొండరెడ్ల సంఘం వ్యవస్తాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ , రాజేందర్ , సూట్రు రామారావురెడ్డి , ముర్ల నాగవేణి , ముర్ల ఉమాదేవి , కెచ్చెల వెంకటేశ్వర రెడ్డి , గుంటి రాజేష్ , వెంకటలక్ష్మి , శ్రీను తదితరులు పాల్గొన్నారు .

## హన్మకొండకు చేరుకున్న పరకాల ప్రభభండ్లు

హన్మకొండ జిల్లా/ములుగు రోడ్డు/అక్షరం న్యూస్: ఎల్కతుర్తిలో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు పరకాల నియోజకవర్గం గీసుగొండ, సంగెం మండలాల నుండి బయల్దేరిన ప్రభభండ్లు నిన్న సాయంత్రం హనుమకొండకు చేరుకున్న తరుణంలో మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్,చల్లా ధర్మారెడ్డి స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి కొబ్బరికాయలు కొట్టు ఘన స్వాగత పలికారు.ఈ సందర్భంగా బండ్లను నడుపుతూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ..బిఆర్ఎస్ రజతోత్సవాన్ని ప్రజలు తమ ఇంటి పండుగల జరుపుకుంటున్నారని,రేపు జరగబోయే మహాసభకు మా పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా తరులుతున్నారని తెలిపాడు.రేపటి సభతో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ఖాయమని ధీమా వ్యక్తం చేశాడు.దేశ చరిత్రలో కనివిని ఎరుగని విధంగా బిఆర్ఎస్ సభ జరుగుతుందన్నాడు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా నూకల వారి రిసెప్షన్ వేడుకలు..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 26 /వైరా (అక్షరంన్యూస్)**



వైరా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండప ప్రధాన కార్యదర్శి నూకల శ్రీనివాసరావు వాణిశ్రీ దంపతుల ఏకైక కుమారుడు వెంకట సాయి కృష్ణ సత్తుపల్లి మండలం బి గంగారం గ్రామ వాస్తవ్యులు శ్రీ సమయ మంతుల సత్యనారాయణ శ్రీమతి దేవి దంపతుల కనిష్ట పుత్రిక సాయి ప్రసన్నతో చైత్రమాస బహుళ ఏకాదశి శతభిష నక్షత్రం యొక్క వృశ్చిక లగ్న శుభా పుష్కరాశి సుహర్తమున బుధవారం రాత్రి 8 .17 నిమిషాలకు గంగారం గ్రామంలో వివాహం ఘనంగా జరిగింది అనంతరం వైరాలో శుక్రవారం శబరి గార్డెన్స్ లో రిసెప్షన్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. రిసెప్షన్ వేడుకల్లో నవ దంపతులను అతిథులు బంధువులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇరు కుటుంబాలకు చెందిన శ్రీ సమయమంతుల వారి నూకల కుటుంబ సభ్యులు వధూవరులను ఆశీర్వదించారు తెలుగువారి సాంప్రదాయ పద్ధతిలో ఆటపాటలతో డ్యాన్సులతో నృత్యాల తో అత్యంత వైభవంగా నిర్వహించారు. నూతన వధూవరులను పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు బానోతు మదన్ లాల్ కట్ట కృష్ణార్జునరావ్ లయన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఉండ్రు శ్యాంబాబు లగడపాటి ప్రభాకర్ రావు చింతలపూడి వెంకటేశ్వరరావు చింతూజు నాగేశ్వరరావు చెరుకూరి శ్రీనివాసరావు కొల్లా రాంబాబు నంబూరు శ్రీనివాసరావు నంబూరు రామారావు నగేష్ షేక్ పాషా సంగిశెట్టి వెంకటేశ్వరరావు కట్ల సురేష్ ఏడు నూతల బుచ్చి రామారావు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి డాక్టర్ తుమ్మ శ్రీనివాస్ రెడ్డి మిట్టపల్లి సత్యంబాబు వనమా మల్లికార్జునరావు ముళ్ళపాటి సీతారాములు సూతకాని జైపాల్ మేడ ప్రసాదరావు వనమా విశ్వేశ్వరరావు మణికుమారి దంపతులు గజ్జల కృష్ణమూర్తి దంపతులు కొప్పు రావూరి కృష్ణమూర్తి ఝాన్సీ దంపతులు కొప్పురావూరి వెంకటకృష్ణ దంపతులు రాయపూడి వెంకటేష్ రజనీ దంపతులు మిట్టపల్లి సత్యంబాబు రాజ్యలక్ష్మి దంపతులు కొణతాలపల్లి నగేష్ పుష్పలత దంపతులు వేమిశెట్టి సురేష్ దివ్య దంపతులు గజ్జల సతీష్ భవ్య దంపతులు మాదినేని దుర్గాప్రసాద్ సునీత దంపతులు మాదినేని లక్ష్మణరావు నాగరాణి దంపతులు నూకల ప్రసాదరావు అన్నపూర్ణ దంపతులు కొప్పురావూరి శబరినాథ్ దంపతులు అతిథులు బంధువులు బంధుమిత్రులు రిసెప్షన్ లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# దేశం కోసం ఎస్ఎఫ్ఐ

**సైద్ధాంతిక భావజాలాన్ని పెంపొందించాలి..**
**తరగతి గదిని..సమాజాన్ని అనుసంధానించాలి..**
**ఆచరణ కోసం అధ్యయనం చేయాలి..**
**సంపదకు బదులు మోడీ దారిద్ర్యం పెంపు..**
**వర్గ చైతన్యం ఇచ్చే సంఘం ఎస్ఎఫ్ఐ..**
**ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభల్లో ప్రొఫెసర్ నాగేశ్వర్ ప్రారంభోపన్యాసం**






**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 26 (అక్షరంన్యూస్)**
ఖమ్మం : ఎస్ఎఫ్ఐ విద్యార్థి సమస్యల పరిష్కారానికే పరిమితం కాలేదని.. కాకూడదని ప్రముఖ విశ్లేషకులు, ప్రొఫెసర్ నాగేశ్వర్ అన్నారు. వర్గ చైతన్యం ఇచ్చే సంఘం ఎస్ఎఫ్ఐ అని పేర్కొన్నారు. విద్యాపరమైన అసమానతలే ఆదాయ పరమైన అసమానతలకు దారి తీస్తాయని.. ధనిక, పేద అంతరాలను దాటి విద్యార్థి ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. ఏ సిద్ధాంతమైనా ఆచరణ నుంచి రావాలని... ఆచరణ కోసం అధ్యయనం చేయాలని సూచించారు. ఆలోచనల పోరాటంలో ఎస్ఎఫ్ఐ ముందుండాలని అన్నారు. విద్యార్థుల దైనందిన సమస్యలను ప్రాపంచిక దృక్పథంతో అనుసంధానం చేయాలని పేర్కొన్నారు. ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రం (సీతారాం ఏచూరి నగర్)లో కొనసాగుతున్న ఐదవ రాష్ట్ర మహాసభల్లో నాగేశ్వర్ రెండో రోజు శనివారం ప్రారంభోపన్యాసం చేశారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సమస్యలకే పరిష్కారం కాలేదని.. కాకూడదూ అన్నారు. ప్రజా ఉద్యమాలకు కీలక నాయకులను ఇచ్చింది ఎస్ఎఫ్ఐ అన్నారు. అనేక సంస్థలకు నిష్ణాతులను ఇచ్చిందీ ఇదేనన్నారు. దేశ ఐక్యతకు వేలాదిమంది ప్రాణాలను పణంగా పెట్టింది ఎస్ఎఫ్ఐ అని తెలిపారు. వర్గ చైతన్యం ఇచ్చే సంఘం ఇదీ అన్నారు. ప్రభుత్వ విద్యా రంగం నాడు బలంగా ఉండేదని.. నాటి భిన్నత్వమే సామాజిక చైతన్యానికి కారణమై ఉండొచ్చని విశ్లేషించారు.

లి ధనిక, పేద అంతరాలను దాటి విద్యార్థి ఉద్యమాలు..

ధనిక, పేద అంతరాలను దాటి విద్యార్థి ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ల లాభాలు 400 శాతం పెరిగితే ఉద్యోగుల జీతాలు ఐదు శాతం మాత్రమే పెరుగుతున్నాయని తెలిపారు. భారతప్రభుత్వం 10 శాతంగా ఉన్న కార్పొరేట్లకు రూ.1.45 లక్షల కోట్ల రాయితీలు ఇస్తోందన్నారు. తద్వారా విద్యా, ఆరోగ్యం లాంటి సామాజిక రంగాల్లో ఖర్చు పెట్టలేకపోతోందని తెలిపారు. రూ. 2.2 లక్షల కోట్లు మాత్రమే సామాజిక రంగాలపై ఖర్చు చేస్తుందన్నారు. కార్పొరేట్ల నుంచి వచ్చే ఆదాయం నానాటికీ తరుగుతుందని.. ఒకప్పుడు 32 శాతంగా కార్పొరేట్ల నుంచి ఆదాయం వస్తే ప్రస్తుతం 26% మాత్రమే లభిస్తోందని తెలిపారు. దేశంలో 22 కోట్ల మంది ప్రజల రోజువారీ ఆదాయం రూ.300 కన్నా తక్కువగా ఉంటే గౌతమ్ అదానికి రోజుకు రూ.1600 కోట్ల ఆదాయం ఎక్కడి నుంచి వస్తుందని ప్రశ్నించారు. స్వాన్ పెట్రోడ ప్రతిపాదన ప్రకారం సంపదపై పన్ను, వారసత్వ పన్ను ఎందుకు విధించకూడదు అన్నారు. ప్రధాని మోడీ సంపదను కాకుండా దారిద్ర్యాన్ని పంచుతానంటున్నారని ఎద్దేవా చేశారు. దేశంలో 40 శాతం సంపద ఒక శాతం మంది చేతిలో ఉంటే 50% జనాభాకు మూడు శాతం ఆదాయం మాత్రమే లభిస్తుంది అన్నారు. ఇలాంటి స్థితిలో ప్రజల కొనుగోలు శక్తి ఎలా పెరుగుతుందని ప్రశ్నించారు. ఎస్ఎఫ్ఐ సైతాంతిక భావాజాలాన్ని పెంపొందించాలని సూచించారు. దేశంలో రాజ్యాంగం మాత్రమే సుప్రీమని తెలిపారు. పార్లమెంటుకు కూడా రాజ్యాంగాన్ని మార్చే అర్హత లేదన్నారు. లౌకికత్వత్వం, సామ్యవాదం అనే పదాలను రాజ్యాంగం నుంచి తొలగించాలని హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతుండటం విడ్డూరంగా ఉందన్నారు. రాజ్యానికి మాత్రమే మతం లేదని లౌకికతత్వం చెబుతుందన్నారు. పహల్గాం ఉగ్ర దాడిని బీజేపీ సోషల్ మీడియా ముస్లిం దాడులుగా చిత్రీకరిస్తోందన్నారు. హార్స్ రైడర్ సయ్యద్ హుస్సేన్ షా పర్యాటకులను కాపాడిన విషయాన్ని గమనించాలని కోరారు.

లి నూతన విద్యా విధానం పేరుతో 300 స్కూళ్లకు మూత: మాజీ ఎంపీ మిడియం సౌహార్ధ సందేశం

సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ఆదివాసీలు తెలంగాణ రాష్ట్రంలో 11 జిల్లాలో ఉన్నారని మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబూరావు తెలిపారు. ఈ ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నడిచే విద్యా సంస్థలను మూసి వేస్తున్నారని చెప్పారు. నూతన విద్యా విధానం పేరుతో దాదాపుగా గత సంవత్సర కాలంలో 300 స్కూళ్లను మూత వేశారని చెప్పారు. 23 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉండగా అందులో ఒక్కరంటే ఒక్కరు కూడా తెలుగు వచ్చిన ఉపాధ్యాయులు లేరని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో నడుస్తున్న పాఠశాల కాబట్టి హిందీ వచ్చిన వారిని ఉపాధ్యాయులుగా నియమించింది అన్నారు. ఏకలవ్య స్కూల్ నిర్వహణ పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం చూస్తుంటే ఆదివాసీల విద్య పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఎట్లాంటి వివక్ష చూపుతుందో అర్థమవుతుందన్నారు. ములుగు గిరిజన విశ్వవిద్యాలయం బోర్డులకే పరిమితమైందని అన్నారు. భద్రాచలం ప్రభుత్వ బీఈడి కాలేజీలో సరైన స్టాఫ్ లేరని డిప్యూటేషన్ నియామకాలతో కాలేజీని నెట్టుకు వస్తున్నారని తెలిపారు. 50 సంవత్సరాల క్రితం ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమంలో ద్వారానే ప్రజాతంత్ర ఉద్యమంలోకి తాను వచ్చానని తెలిపారు. విద్యార్థులను ఉత్తమమైన పౌరులుగా తీర్చిదిద్దే ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. శాస్త్రీయ విద్య, సమాజ మార్పుకు ఎస్ఎఫ్ఐ ఎనలేని కృషి చేస్తుందని అన్నారు. రాబోయే కాలంలో విద్యా వ్యాపారీకరణకు వ్యతిరేకంగా పాలకవర్గ విధానాలపై ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు.

లి సవాళ్ల మధ్య విద్యారంగం: సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు

ప్రస్తుతం విద్యార్థి ఉద్యమం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు. కొత్త సవాళ్లు, అనేక ఆటుపోట్లు ఎదురైనా సమాజ మార్పుకు నికరంగా నిలిచిన సంఘం ఎస్ఎఫ్ఐ అని పేర్కొన్నారు. మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా దేశాన్ని కాపాడేందుకు నిజమైన దేశభక్తులైన మనం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభ విజయవంతమై భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని ఆకాంక్షించారు.

లి ఎస్ఎఫ్ఐ దృక్పథాన్ని ఇచ్చింది: మువ్వా శ్రీనివాసరావు

ఎస్ఎఫ్ఐ తనకు దృక్పథాన్ని ఇచ్చిందని ఆహ్వాన సంఘం చైర్మన్ మువ్వా క్రాంతి శ్రీనివాసరావు అన్నారు. స్వావలంబన ఇవ్వని విద్య వ్యర్థమని వివేకానందుడు అన్న మాటలను గుర్తు చేశారు. నూతన విద్యా విధానం పేరుతో విద్యా కాషాయీకరణ చేస్తూ.. చరిత్రను మార్చి వేస్తున్నారని ఆరోపించారు. చదువుకునే దాంట్లో ఏది కరెక్ట్ ఏది తప్పో తెలుసుకోవాల్సిన స్థితి దాపురించిందన్నారు. ఎస్ఎఫ్ఐ పేరు వినగానే కుర్రవాణ్ని అవుతానని, ఈ సభలో మాట్లాడుతుంటే 45 ఏళ్ల క్రితం 'నా ముఖం నేను చూసుకున్నట్టు' ఉందన్నారు.

లి ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి నాయకులు రూ.3.25 లక్షల చెక్కును అందజేశారు.

ఈ సభలో సీఐటీయూ జాతీయ నాయకులు ఎస్ వీరయ్య, ఏఐఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, ఏఐడీఎస్ వో రాష్ట్ర నాయకులు మల్లేష్ సౌహార్ధ సందేశం ఇచ్చారు. సభలో ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు వీపీ సాను, ఉపాధ్యక్షులు ఆధిత్య నారాయణ్, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ ఎల్ మూర్తి, టి. నాగరాజు, రిసెప్షన్ కమిటీ చైర్మన్ రవిమారుత్, ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు ఐవీ రమణారావు, కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొప్పిశెట్టి సురేష్, ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్, ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి సంఘ నాయకులు ఎం. సుబ్బారావు, కోట రమేష్, భూక్యా వీరభద్రం, మూఢ్ శోభన్ నాయక్, కళ్యాణం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# భూమి కలిగిన ప్రతి రైతుకు భూ భారతి చట్టం ద్వారా పాస్ పుస్తకాలు అందించాలి..

## తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 26 /వైరా (అక్షరంన్యూస్ )**

కొణిజర్ల:– తెలంగాణ రాష్ట్రం లో భూమి కలిగిన ప్రతి రైతుకు భూ భారతి చట్టం ద్వారా హక్కు కల్పించి పట్టాదారు పాస్ పుస్తకాలు అందించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శనివారం కొణిజర్ల మండల కేంద్రం లో ప్రభుత్వం నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సు లో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్, రెవెన్యూ డివిజన్ అధికారి జి నరసింహారావు ముఖ్య అతిథిలు గా పాల్గొన్నారు, భూ భారతి అవగాహన సదస్సు లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ 1948 ఖాస్ర పహాణీ రికార్డు చట్టం,1971 ఆర్ ఓ ఆర్ చట్టం,2020 ధరణీ చట్టం భూ హక్కు ల సమస్యలు పరిష్కారం పూర్తి స్థాయిలో చేయలేదు అన్నారు,భూ భారతి చట్టం ద్వారా సమగ్ర భూ సర్వే జరిపి భూమి కలిగిన ప్రతి రైతుకు ఆ భూమి మీద హక్కు కల్పించాలి అని అన్నారు. ధరణి పోర్టల్ ద్వారా 18 లక్షల ఎకరాల భూమిని పార్ట్ బి లో ఉంచి సాగు దారులకు హక్కులు లేకుండా చేశారు అని అన్నారు, సాదాబైనామ దరఖాస్తులు పరిష్కారం కేవలం 2020 అక్టోబర్ 12 నుంచి 2020 నవంబర్ 10 వరకు మీసేవ ద్వారా ఆన్లైన్ చేసి దరఖాస్తులు పరిష్కారం చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది అని ఇది సరికాదని అన్నారు 2014 జూన్ 2 వరకు తెల్ల కాగితం క్రయం పొందిన రైతులందరికీ సాధాబైనాం ద్వారా పాస్ పుస్తకాలు అందించాలి అని సన్న చిన్న కారు రైతులకు ఉచితంగా పాస్ పుస్తకాలు అందించాలి అని కోరారు 1971 ఆర్ ఓ ఆర్ చట్టం సెక్షన్ 26 ప్రకారం రెవెన్యూ రికార్డుల లో పట్టాదారు కాలంతోపాటు అనుభవదారు కాలం ఉందని ధరణి లో అనుభవ కాలం తొలిగించడం వల లక్షల మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని అనుభవదారు కాలం పునరుద్ధరణ చేయాలి అని డిమాండ్ చేశారు కొణిజర్ల మండలం సింగరాయపాలెం రెవెన్యూ లో 70 సంవత్సరాల నుంచి సాగు చేస్తున్న రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయడం లేదని అన్నారు, జమిందార్,జాగిదార్, భూస్వామ్య వ్యవస్థ రద్దు జరిగిన దశాబ్దాల కాలం నుంచి జాగిదారులు పేర్లు తో పట్టా కాలం ఉండటం వల్ల రైతులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని భూ భారతి చట్టం లో ఈ సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు ఉప్పలచెలక లో రెవెన్యూ, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వివాదం పరిష్కారం చేసి సర్వే నెంబర్ 51లో సాగు భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి అని డిమాండ్ చేశారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2011 లో వచ్చిన లైసెన్స్ డు సాగు దారుల గుర్తింపు చట్టం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి కౌలు రైతులకు ప్రభుత్వం అన్ని రకాల సబ్సిడీ సహాయం అందించాలి అని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, రైతు సంఘం జిల్లా నాయకులు కొప్పుల కృష్ణయ్య, చెరకు మల్లి కుటుంబరావు, దొడ్డపనేని కృష్ణార్జున్ రావు, చిన్న దానయ్య, తదితరులు పాల్గొన్నారు



# గొర్రెల సొసైటీల మూలధనం కోటి

**రూపాయల ను గొర్రెల సొసైటీలకు అప్పగించాలి...**
**ఎన్సిఏసి రుణాలకు పావలా వడ్డీ కట్టించి**
**గొర్రెల సొసైటీ సభ్యులకు చేయూతనివ్వాలి..**
**లోన్లు కట్టిన వారందరికీ రెట్టింపుగా 2లక్షలు లోనూ ఇవ్వాలి...**
**నగదు బదిలీ రెండు లక్షలు రూపాయలు కురుమ యాదవులకు ఇచ్చే విధంగా**
**రాజీవ్ యువ వికాస్ పథకం కింద అధిక ప్రాధాన్యత కల్పించాలి..**
**తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ**
**మంత్రి సహాయకులు దయాకర్ రెడ్డి కి వినతి..**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 26( అక్షరంన్యూస్)**

పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీసు నందు రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి సహాయకులు దయాకర్ రెడ్డి గారికి తెలంగాణ యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి గుమ్మా రోశయ్య గారి ఆధ్వర్యంలో వినతీ పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న 130 గొర్రెల సొసైటీలు 30 సంవత్సరాల నుండి తమ మూలధనాన్ని దాచిపెట్టి 98 లక్షల రూపాయలు ఉనట్టు గతం లో ఉన్నటువంటి అధ్యక్షులు ప్రకటించారు. అట్టి మూలధనాన్ని బేస్ చేసుకొని ఎ.న్సీ.డీ.సీ వారుసుమారు10కోట్లురూపాయలు జిల్లా గొర్రెల సొసైటి కి ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇట్టి డబ్బును గొర్రెలసొసైటిసభ్యులలోకొద్దిమందికి అనగా సొసైటీ అధ్యక్షునికి 2నుండి 10 లక్షల వరకు, సభ్యునికి 1 లక్షల వరకు రుణాలను వారీ సొంత ఆస్తి తాకట్టు పెట్టుకొని రుణం ఇచ్చారు. గతంలో పావలా వడ్డీ అని చెప్పి ఇప్పుడు రూపాయి వడ్డీని వసూలు చేస్తున్నారు .ఇదికురుమయాదవులకు భారం అని, మంత్రిగారు జోక్యం చేసుకొని పావలా వడ్డీకి మార్చాలని , ఏన్.సి.డీ.సీ.నిధుల పై ఆడిట్ నిర్వహించి సకాలంలో వాటిని రేణువల్ చేసి అదనపు నిధులు తెచ్చి మిగిలిన సభ్యులకు కొత్త లోన్లు ఇవ్వడం లో,. రుణం చెల్లించిన వారికి వెంటనే రెట్టింపు 2 లక్షల రూపాయల రుణాన్ని ఇచ్చి ప్రోత్సహించడం లో గతం లో గొర్రెల సొసైటి అధ్యక్షుడిగాఉన్న మేకల మల్లిబాబు యాదవ్ గాని,పసు సంవార్ధక శాఖ అధికారి గాని విఫలం అయ్యారని,అంతేకాకుండా వచ్చిన నిధులను సద్వినియోగం చేయడంలో,పారదర్శకతనుపాటించడంలోఅవకతవకలుజరిగాయని ,దీనిపై తగిన విచారణ చేపట్టాలని తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా కార్యదర్శి మాజీ వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మారోశయ్య యాదవ్ తెలిపారు. గతంలో ఉన్న 98 లక్షల రూపాయలు వడ్డీతో సహా గొర్రెల సొసైటీ సభ్యులందరి సొమ్మును ఆడిట్ చేసి ఈరోజుకి ఎంత నిల్వ ఉందో చెప్పాల్సిన అవసరం జెడి గారికి ఉందని కానీ నేటి వరకు సర్వసభ్యసమావేశంనిర్వహించకుండా ఏకపక్షంగా అధికారులు నిర్ణయాలుతీసుకొనివ్యవహరించడం సరైనది కాదని, ఈ విషయంపై మంత్రిగారు జోక్యం చేసుకొని జెడి గారిని మందలించి వెంటనేనిధులపై వివరణ ఇవ్వాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆయన వెంట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్ యాదవ్ ,జిల్లా కన్వీనర్ కోడి లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ వినతి పత్రంపై స్పందించిన దయాకర్ రెడ్డి గారు వర్షం వర్ధక శాఖ జెడి గారితో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఒకవేళ జెడి గారు స్పందించకపోతే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఉగ్రవాదం నశించాలి.మానవత్వం వర్ధిల్లాలి.

**ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ.**
**ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న 8 మసీదులకు చెందిన ముస్లిం కమిటీ సభ్యులు.**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 26 /అక్షరం న్యూస్ :**

కాశ్మీరులో మారణహోమం సృష్టించిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ఉగ్రవాదం నశించాలి మానవత్వం వర్ధిల్లాలి అని ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ షఫీ మున్నా అజీమ్ సలీం ఫిరోజ్ తదితర మజీద్ కమిటీ పెద్దలు ఆకాంక్షించారు. శనివారం కాశ్మీర్లో జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా మృతులకు సంఘీభావ శాంతి ర్యాలీని పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి యువి సెంటర్ మసీద్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశం లౌకిక దేశంగా విరధిల్లుతుందని భారతదేశంలోని పౌరులందరూ కులమతాలకు అతీతంగా సోదర భావంతో ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారని ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్న భారత దేశంలో ఉగ్ర దాడులను సహించేది లేదని అన్నారు. కాశ్మీరు అందాలను తిలకించేందుకు వచ్చిన పర్యటకులపై విచక్షణారహితంగా దాడులు చేసి హత్య చేసిన ఉగ్రముఖలను కఠినంగా శిక్షించాలని కోరారు. అదే సందర్భంలో పర్యటకులకు కల్పించే భద్రత వైఫల్యాలపై కూడా మరోసారి సమీక్షించి సంధ్యాత్మక ప్రదేశాలలో భద్రత నిఘా పెంచాలని కోరారు. కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడి ఏ ఒక్క మతానికో కులానుకో చెందినది కాదని యావత్ భారతదేశంపై జరిగిన దాడిగా పరిగణించి ఉగ్రవాదం ఏ మతంలో ఉన్న అంతమొందించాల్సిందేనని వారు స్పష్టం చేశారు. ఉగ్రవాదంపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయానికి భారతీయులందరూ మద్దతుగా నిలుస్తారని అందులో ఏ సందేహం లేదని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఉగ్ర మొక్కలు చేసే విచ్చిన కర్ర చర్యలను మతాల మధ్య చిచ్చులు పెట్టే ఆయుధంగా వాడుకోవద్దని కోరారు. సర్వర్ ఆలీ భాష మస్తాన్ అలీ సుభాని జాకీర్ కరిముల అలీ ఖాన్ అసాద్ సుభాన్ అక్బర్ తదితర మైనార్టీ ముస్లిం పెద్దలు ర్యాలీలో అగ్రభాగాన్ని నిలిచి కొవ్వొత్తులు పట్టి మతసామరస్యం వర్ధిల్లాలి ప్రపంచశాంతి వర్ధిల్లాలి ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేయగా




జాతీయ జెండా పట్టి ర్యాలీలో పాల్గొన్న ముస్లిం మహిళలు.

ఉగ్ర దాడికి నిరసనగా ముస్లిం మజీద్ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘీభావ శాంతి ర్యాలీలో పట్టణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ముస్లిం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనటమే కాకుండా జాతీయ జెండాలను చేతపట్టి ప్రపంచ శాంతి వర్ధిల్లాలి మతసామరస్యం వర్ధిల్లాలి ఉగ్రదాడులను అరికట్టాలి అంటూ నినర్దిస్తూ ప్రదర్శన అగ్రభాగంలో నిలిచి తమ దేశభక్తిని చాటారు. ఉగ్రవాదం ఏ మతంలో ఉన్న ప్రమాదకరమైన అని నియమిస్తూ భారతదేశం లోకి దేశంగా వర్ధిల్లాలని ఉగ్రదాడులను మతాలకు అంటగడుతూ చిచ్చులు పెట్టడం జరిగింది కాదని మొదటిసారిగా ముస్లిం మహిళలు వీధుల్లో కొచ్చి శాంతి ప్రదర్శన నిర్వహించడం పట్టణంలోనే ప్రత్యేకతను సంతరించుకుంది.



## కూరాకుల భూలక్ష్మి భౌతికకాయానికి నివాళు లర్పించిన...తెలంగాణ యాదవ్ మహాసభ జిల్లా కార్యదర్శి గుమ్మా రోశయ్య యాదవ్

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 26( అక్షరంన్యూస్)**

ఖమ్మం నగరంలో ప్రకాష్ నగర్ ఏరియాలో కూరాకుల భూలక్ష్మి అనారోగ్యంతో ఈరోజు హటాత్తుగా మరణించడంతో విషయం తెలుసుకున్న తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా కార్యదర్శి మాజీ వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మా రోశయ్య యాదవ్ వారి స్వగృహానికి వెళ్లి కూరాకుల భూలక్ష్మి యాదవ్ గారి భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి, ఆమె భర్త కురాకుల పుల్లయ్య యాదవ్ కు ధైర్యం చెప్పి తెలంగాణ యాదవ్ మహాసభ మీ కుటుంబానికి అండదండగా ఉంటుందని మాట్లాడారు. లిఆయన వెంట తెలంగాణ యాదవ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భారి మాల్సూర్ యాదవ్, జిల్లా కన్వీనర్ కోడి లింగయ్య యాదవ్, మహిళా అధ్యక్షురాలు చిత్తారు ఇందుమతి యాదవ్, స్థానిక నాయకులు పొదిల వీరస్వామి యాదవ్, రెడ్డబోయిన కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సరోజినీ వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ జన్మదిన వేడుకలను



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఎప్రిల్ 26/ అక్షరం న్యూస్ :**

భద్రాచల నియోజకవర్గ ప్రజలందరికీ సుపరిచితుడు, సౌమ్యుడు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ భద్రాచల నియోజకవర్గ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్ జన్మదినం సందర్భంగా స్థానిక సరోజినీ వృద్ధాశ్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో కేకును కట్ వేడుకలను నిర్వహించారు. అనంతరం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఆశ్రమంలోని వృద్ధులకు, వికలాంగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్నటువంటి పెద్దలందరూ, ఆశ్రమ నిర్వాహకులు జన్మదినం జరుపుకుంటున్న సరెళ్ళ నరేష్ కి దీవెనలు ఆశీస్సులు తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ , భద్రాచల మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్ మాట్లాడుతూ.

యూత్ కాంగ్రెస్ వ్యవస్థ నుంచి ఈరోజు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని విశేషమైన సేవలు అందిస్తూ, కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరితో సఖ్యతగా మెలుగుతూ,క్రమశిక్షణ గల నాయకుడిగా విశేష ఆదరణ పొందిన వ్యక్తి సరెళ్ళ నరేష్ అని పట్టు యొక్క ప్రతి విషయంలో నువ్వు తొందరపాటు లేకుండా సమయాలు కూలంగా నిర్ణయాలు తీసుకోవడంలో ఆయన దిట్ట అని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆ భద్రాచల సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఆయనకి వారి కుటుంబానికి ఉండాలని నాయకులు మాట్లాడారు.

ఈ జన్మదినం వేడుకలలో....

టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ , మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొడ్డిపట్ల సత్య లింగం , భద్రాచల హెటల్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి భక్తుల కృష్ణారెడ్డి, పట్టణ ప్రముఖులు ధనకొండ ప్రసన్న,ఓబీసీ సెల్ నాయకులు మాగాపు రాజు,రాగం సుధాకర్, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, ఆర్జి సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, పులిదిండి సాగర్ బాబు,యూత్ కాంగ్రెస్ నాయకులు పగిడిపల్లి వంశీ, తాడిసేటి మల్లీ, శ్రీను, డానియల్ రత్న,కుప్పిలి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ పిఓ ని కలిసిన బస్తర్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 26/ అక్షరం న్యూస్ :**

తమ రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు లేక పక్క రాష్ట్రాలకు చిన్న పెద్ద తేడా లేకుండా తమ కుటుంబాలతో కలిసి పట్టణ ప్రాంతాలలో మరియు గ్రామీణ ప్రాంతాలలో కూలి పనులు చేసుకుంటూ జీవనాధారం పెంపొందించుకుంటున్న వలస వాదులు ఎక్కడ నివసిస్తున్నారో సర్వే చేయడానికి రావడం జరిగిందని చత్తీస్గఢ్ రాష్ట్రం బస్తర్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ కళ్యాణ సింగ్ అన్నారు. శనివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బస్తరు జిల్లా నుండి వలస వచ్చిన వలసదారుల వివరాలు సర్వేలో భాగంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ను తన ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు బి రాహుల్ బృందం సభ్యులకు కొన్ని సూచనలు ఇస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చాలా చోట్ల పక్క రాష్ట్రము నుండి వలస వచ్చిన వారు ఎక్కువ శాతం పల్లె ప్రాంతాలలో ఇతర పనులు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని, కానీ ఇక్కడ నివసిస్తున్న కోయ తెగలతోపాటు గుత్తి కోయలు కూడా పల్లె ప్రాంతాలలో ఆవాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారని బృందం సభ్యులకు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వలసవాదులు గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న వివరాలు సేకరించడానికి ఐటిడిఏ తరుపున జూనియర్ అసిస్టెంట్ ను ఆ బృందం వెంట పంపించడం జరిగిందని అన్నారు.బస్తర్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఈ జిల్లాలకు రావడం జరిగిందని పట్టణాలలో కానీ పల్లెల్లో కానీ నివసిస్తున్న వలసవాదుల కుటుంబాలు ఎంతమంది ఉన్నారు. తిరిగి వారు స్వరాష్ట్రానికి వచ్చేది రానిది వారి ఇండ్లకు వెళ్లి ఆ సభ్యులను అడిగి తెలుసుకుని, పూర్తిస్థాయిలో సర్వే చేసి బస్తర్ జిల్లా కలెక్టర్ కు ప్రతిపాదనలు సమర్పించడం జరుగుతుందని ప్రాజెక్టు అధికారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, బృందంలోని సభ్యులు రవీంద్ర టిక్కీ, ధీరజ్ నాగ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం సిపిఐ పట్టణ తాత్కాలిక కన్వీనర్‌గా మారెడ్డి శివాజీ

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 26/ అక్షరం న్యూస్ :**



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ తాత్కాలిక కన్వీనర్ గా మా రెడ్డి శివాజీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎస్ వి ఎస్ నాయుడు అధ్యక్షతన జరిగిన పట్టణ ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశంలో ఈ ఎన్నిక చోటుచేసుకుంది. ఏఐటీయూసీ పట్టణ తాత్కాలిక కన్వీనర్ గా కంభం మెట్టు శ్రీనివాస్, ఏఐవైఎఫ్ పట్టణ తాత్కాలిక కన్వీనర్ గా గుంజా రామారావు, మహిళా సమాఖ్య పట్టణ తాత్కాలిక కన్వీనర్ గా బైరు వరలక్ష్మిని కూడా పట్టణ కమిటీ ఎన్నుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ మేడే ను వాడ వాడల ఘనంగా నిర్వహించుకుందామని చెప్పారు. పార్టీ తాత్కాలిక కన్వీనర్లుగా ఎన్నికైన సభ్యులు చురుకుగా పార్టీ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని చెప్పారు. కార్మిక వర్గాన్ని ఏకం చేసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాధికారులకు వినతి పత్రాలు అందజేసి సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు సాగాలని, యువజన నాయకత్వం కూడా చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీ కార్యక్రమాల్లో అగ్రభాగాన నిలవాలన్నారు. మహిళా సమాఖ్య ద్వారా మహిళల పట్ల జరుగుతున్నదాడులు, అగాయిత్యాలు, హింసలు, ఇబ్బందులపై నిరసన వ్యక్తం చేయాలని, అందరినీ సంఘటితపరచి కలిసికట్టుగా ముందుకు సాగాలని చెప్పారు. పార్టీపరంగా ఏ సమస్యలు ఎదురైనా జిల్లా నాయకత్వానికి వివరించి వారి సలహాలు సూచనలతో ముందుకు సాగుదాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మీసాల భాస్కరరావు, ఏపూరి వెంకటేశ్వరరావు, మహేష్, త్రిమూర్తులు, వెంకన్న, శోభన్, సీతారామరాజు, వెంకటమ్మ, రమణమ్మ, జ్యోతి, అజీమ్, చంటి, వెంకట రావు, సతీష్ కుమార్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో క్లిష్టమైన సర్జరీ విజయవంతం

### ...వైద్య బృందానికి అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ – 26 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ మహిళకు వైద్యులు క్లిష్టమైన ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు.క్లిష్టమైన సర్జరీని విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన ఒక మహిళకు ఆరు నెలల క్రితం సీజరియన్ జరిగిందని, అప్పటి నుండి ఆమె అప్పేండిక్స్ తో బాధ పడుతుందని, నిన్న ప్రైవేట్ ఆసుపత్రిలో ఫిజిషియన్ ను సంప్రదించగా ఇది అప్పేండిక్స్ అని చెప్పడము జరిగింది.ఈ క్రిటికల్ కండిషన్ లో ఆ మహిళ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి ఏప్రిల్ 25న రావడం జరిగిందని, వెంటనే మహిళను చూసి అడ్మిట్ చేసుకొని , ఏప్రిల్ 26న డా. సాయి ప్రసాద్, జనరల్ సర్జన్, డా. అమరసింహ రెడ్డి లాప్రోస్కోప్ సర్జన్ డా. కె.శ్రీధర్,సూపరింటెండెంట్, డా. స్వాతి, డా. భవాని కలిసి ఆ మహిళకు లాప్రోస్కోప్ సర్జరీ విజయవంతంగా చేశారని తెలిపారు. ఈ శస్త్ర చికిత్సను విజయవంతగా నిర్వహించిన డాక్టర్ల బృందాన్ని, ఆసుపత్రి సిబ్బందిని లిజిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్షలి ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు, శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడికి నిరసనగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం..!





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

జమ్మూ కాశ్మీర్ పహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది అమాయక భారతీయులు ప్రాణాలు కోల్పోయిన దారుణ ఘటనను ఖండిస్తూ కందుల సంధ్యారాణి నేతృత్వంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.రామగుండం మండలం కుందనపల్లి గ్రామంలో బీజేపీ కార్యకర్తలు గ్రామప్రజలతో కలిసి కొవ్వొత్తులు పట్టుకొని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం రామగుండం రైల్వే స్టేషన్ సమీపంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రామగుండం ఇంచార్జ్ శ్రీమతి కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... "ఉగ్రవాదం వంటి నీచమైన చర్యలను దేశ ప్రజలంతా గట్టిగా ఎదుర్కొని, దేశ సమగ్రతకు కట్టుబడి ఉండాలి అన్నారు..."దేశాన్ని ముక్తంగా, శాంతియుతంగా ఉంచేందుకు బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉంది అన్నారు.ఉగ్రవాదాన్ని రణరంగంలోనే నిలువరించే నిబద్ధత కేంద్ర ప్రభుత్వానికి ఉంది అన్నారు. ఈ దాడులు మన ఉత్సాహాన్ని తగ్గించలేవు. ప్రతి భారతీయుడు దేశ రక్షణ కోసం ఒక సైనికుడిగా నిలబడాలి," అని ఉద్ఘాటించారు.ఉగ్రవాద దాడుల్లో మృతి చెందిన అమాయకుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి ఆత్మకి శాంతి చేకూరాలని కోరుకున్నారు...ఈ కార్యక్రమంలో చిలువేరు కుమార్, బరిగెల ప్రసాద్,బట్టల అశోక్,పోతరవేన కుమార్,పోతరవేన అశోక్,దొంతుల భీమయ్య,అనగంటి నరేష్,వినయ్,గణేష్,సాయి చంద్ర,పవన్ సింగ్,రాకేష్,ఎనగంటి శ్రీనివాస్,మేకల కుమార్,అరుణ్,అనిల్,కిరణ్,పాస్తం సాయి,రాజు ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ విషయంలో వస్తున్న ఫేక్ ఫోన్ కాల్స్ కు స్పందించవద్దు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ చెల్లించాలని వస్తున్న ఫేక్ ఫోన్ కాల్స్ కు స్పందించవద్దని రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణ శ్రీ కోరారు. ఇటీవల కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మునిసిపల్ అధికారుల పేర వ్యాపారులకు ఫోన్ చేస్తూ , లైసెన్స్ ఫీజు చెల్లించకుంటే దుకాణాలను సీజ్ చేస్తామంటూ బెదిరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న విషయం దృష్టికి వచ్చిందని అన్నారు.ఇలాంటి కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్ లైన్ లో డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ పొందే సౌలభ్యాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. వివరాల కొరకు నగర పాలక సంస్థ కార్యాలయంలోని సంబంధిత విభాగంలో స్వయంగా లేదా ఫోన్ నెం 9966626680 లో కిరణ్, హెల్త్ అసిస్టెంట్ గారిని సంప్రదించాలని అన్నారు.

## సొంతగూటికి చేరిన పెండ్లి మల్లారెడ్డి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 26:**

స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని డాక్టర్ రాజయ్య నివాసంలో రఘునాథపల్లి మండలంలోని గ్రామానికివెల్డి చెందిన మాజీ రఘునాథపల్లి మండలసర్పంచ్ ఫోరం అధ్యక్షులు, పెండ్లి మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనె యాదవ రెడ్డి వారి అనుచరులుస్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రాజయ్య వారికి కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. రాబోవు కాలంలో మీ అందరికీ తగు ప్రాధాన్యత ఇస్తూ, పార్టీలో సముచిత స్థానం కల్పించి కంటికి రెప్పలా కాపాడుకుంటాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ నూనే ముంతల యాకస్వామి గౌడ్, మాజీ యంపీటీసీ దున్నపోతుల సత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ సింగిరెడ్డి తిరుమల్ రెడ్డి, పెండ్లి సత్తిరెడ్డి, భూపాల్ రెడ్డి, పేద్దగోని రాజుగౌడ్, గోనే మల్లా రెడ్డి. గోనే యాదవరెడ్డి. బైరగోని శ్రీనివాస్ గౌడ్, రఘునాథపల్లి మండల ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# 139వ మే డే "కార్మిక హక్కుల దీక్ష దినం" కరపత్రం ఆవిష్కరణ!

### మే-డే స్ఫూర్తితో మే 20 జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు పిలుపు!లి



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి ఏప్రిల్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రానున్న 139వ మే-డే ను 'కార్మిక హక్కుల దీక్ష దినం' గా పాటించాలనే కరపత్రం ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో మున్సిపల్ కార్మికుల సమక్షంలో శనివారం సిఐటియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవమైన మే డే ను ఈసారి కార్మిక హక్కుల సాధన కోసం పోరాట దీక్ష దినంగా జరుపుకోవాలని, 139 సంవత్సరాల కాలంలో అనేక పోరాటాలు, ప్రాణ త్యాగాలు చేసి కార్మికులు అనేక హక్కులు, కార్మిక చట్టాలను సాధించుకోవడం జరిగింది. పెట్టుబడిదారులు లాభాపేక్షతో కార్మికులను పీల్చి పిప్పి చేసి పని చేయించుకునే ఆ కాలంలో 12గంటలు, 16 గంటలు పని చేయించుకున్న దానిని ప్రతిఘటించి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకోవడం జరిగింది. అలాంటి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 8 గంటల పని దినం నేడు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాస్తూ పెట్టుబడిదారులకు కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తూ 12 గంటల వరకు పని చేయించుకునే విధంగా 29 చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చింది. ఈ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, పాత చట్టాలనే కొనసాగించాలనీ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించ రాదని, రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను నిలుపుకోవాలనే తదితర డిమాండ్ల కోసం మే 20న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను 11 జాతీయ కార్మిక సంఘాలు, వివిధ రంగాల స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు సమ్మె చేయనున్నాయి. అందుకే ఈసారి జరుపుకో నున్న మే డే ను కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ల వ్యతిరేక పోరాట దినంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్ర మంలో సిఐటియు జిల్లా ఉపాధ్య క్షులు ఎన్ బిక్షపతి, సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, మున్సిపల్ యూనియన్ నాయకులు పి సునీత, లక్ష్మయ్య, పెగడపల్లి లక్ష్మణ్, రాణి ,దేవమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులను సకాలంలో పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### విద్యుత్ పోల్ తరలింపు పనులకు చెల్లింపులు పూర్తి చేయాలి
### అంతర్గత పెండింగ్ మున్సిపల్ రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలి
### సుల్తానాబాద్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్




**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ –26 అక్షరం న్యూస్**

సుల్తానాబాద్ పట్టణంలో చేపట్టిన డబ్బులు రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శనివారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిఅదనపు కలెక్టర్ అరుణ శ్రీలి తో కలిసి సుల్తానాబాద్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, సుల్తానాబాద్ పట్టణంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రోడ్డు విస్తరణలో భాగంగా పట్టణంలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అవసరమైన పరిపాలన అనుమతులను కలెక్టర్ మంజూరు చేశారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. పట్టణంలో రోడ్డు విస్తరణ కార్యక్రమంలో భాగంగా అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపు కోసం మున్సిపాలిటీ వెంటనే నిధులను విద్యుత్ శాఖకు చెల్లించాలని కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్లో ఉన్న అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని అన్నారు.

పట్టణంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆస్తిపన్ను వసూలు పై శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ పట్టణంలో భవన నిర్మాణ పనులపై నిఘా పెట్టాలని, అనుమతులు లేకుండా ఎట్టి పరిస్థితుల్లో భవన నిర్మాణాలు జరగడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రోడ్లు భవనాల శాఖ భావ్ సింగ్, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ నిహాజ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిసార్ - ఇమ్రాన్ స్మారక గ్రాండ్ క్రికెట్ టోర్నమెంట్..!!

### టాస్ వేసి టోర్నమెంట్ ప్రారంభించిన బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి..!!






**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించిన రామగుండం ప్రాంతానికి చెందిన నిసార్ మరియు ఇమ్రాన్ గార్ల స్మారకార్థంరామగుండం ప్రాంతానికి చెందిన యువత జెన్కో గ్రౌండ్ లో గ్రాండ్ క్రికెట్ టోర్నమెంట్ ని బిజేపీ రామగుండం ఇంచార్జ్ లికందుల సంధ్యారాణి – పోచంలి సహకారంతో ఏర్పాటు చేశారు.క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా వారు విచ్చేసి ముందుగా క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులను పరిచయం చేసుకొని అనంతరం టాస్ వేసి టోర్నమెంట్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ....."నిసార్, ఇమ్రాన్ గార్ల సేవలు మరువలేనివి అన్నారు. వారి స్మరణలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ ద్వారా యువతకు క్రీడా స్ఫూర్తిని, సమాజం పట్ల బాధ్యతను తెలియజేస్తుంది అన్నారు.. క్రీడలు జీవితానికి మార్గదర్శకాలని,యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి," అని తెలిపారు.యువత మత్తు పదార్థా లకు బానిస కాకుండా, మానసికంగా మరియు శారీరకంగా దృఢంగా తయారు కావాలన్నారు..మన రామగుండం ప్రాంతం నుండి స్పోర్ట్స్ మీద ఉత్సాహం ఉన్న యువతి, యువకులకు మా వంతు ప్రోత్సాహం అందజేస్తూ వారు ముందుకు వెళ్ళడానికి మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ మరియు సతీష్ రెడ్డి, నాయకులు ఈదునూరి చిరంజీవి,సిలివేరు అంజి,సల్మాన్, చోటు,సంజీవ్, బాబర్,మహారాజ్,ఉమర్, షారు,ఆసీఫ్, దయాకర్ పాల్గొన్నారు

## రాగల 3 రోజులలో అధిక ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం

### ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ –26 అక్షరం న్యూస్బీ**

రాగల 3 రోజులలో అధిక ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం ఉందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మన జిల్లాలో రాగల మూడు రోజుల వరకు (ఏప్రిల్ 27 నుంచి ఏప్రిల్ 30) వాతావరణ విశ్లేషణ వాతావరణ శాఖ అందించిందని, ఏప్రిల్ 27న తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడా కురిసే అవకాశం ఉందని, ఉష్ణోగ్రతలు 36 నుంచి 40 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఏప్రిల్ 27న జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు. ఏప్రిల్ 28 నుంచి ఏప్రిల్ 30 వరకు పెద్దపల్లి జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుండి మూడు డిగ్రీలు అధికంగా ఉండే అవకాశం ఉందని, వాతావరణ శాఖ అంచనా ప్రకారం 41 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నవోదయ అవకాశాలు ఉన్నాయని, అదే సమయంలో వడ గాల్పులు వీచే అవకాశం , రాత్రిపూట వేడి వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని , ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జవహర్ లాల్ స్టేడియంలో 'మాబ్ ఆపరేషన్' మాక్ డ్రిల్ ప్రాక్టీస్



శాంతిభద్రతలను పరిరక్షించటమే మాబ్ ఆపరేషన్ డ్రిల్ ముఖ్య లక్ష్యం. : పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్

**జ్యోతి నగర్ ఎంపీటీసీ ఏప్రిల్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అక్రమంగా గుమ్మిగుడిన జన సమూహాలను కంట్రోల్ చేయుటకు, అవాంఛనీయ సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చినప్పుడు, (144) 163 బి ఎం ఎం ఎస్ సెక్షన్ అమల్లో ఉన్న సందర్భంలో ప్రజల శాంతి భద్రతల నేపథ్యంలో పోలీసులు ఏ విధంగా స్పందించాలి, అక్రమ జన సమూహాలను ఏ విధంగా చెదరగొట్టాలి అనే వ్యూహంలో భాగంగా రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు రామగుండము గోదావరిఖని లోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియం గ్రౌండ్ లో శనివారం మాక్ డ్రిల్ నిర్వహించారు. గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని సబ్ డివిజన్ గోదావరిఖని 1 టౌన్, రామగుండంసర్కిల్ సివిల్ పోలీసులకు లిమాబ్ ఆపరేషన్-మాక్ డ్రిల్ ప్రాక్టీస్‌లి నిర్వహించారు. ఈ కార్యక్రమం కు పెద్దపల్లి డిసిపి కర్ణాకర్ ముఖ్యఅతిథిగా హాజరై సిబ్బంది తో మాట్లాడారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ....ప్రజల, ప్రభుత్వ ఆస్తులు ద్వంసం చేస్తూ విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ, జన సమూహాలను నియంత్రించి శాంతిభద్రతలను ఎలా నియంత్రించాలన్న వాటిపై మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్ ముఖ్య ఉద్దేశాన్ని సిబ్బందికి డీసీపీ వివరించారు. మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతలకు విఘాతం కలిగినప్పుడు, ఘర్షణలు తలెత్తినప్పుడు శాంతిభద్రతలను పరిరక్షించడానికి పోలీస్ శాఖ ఎలా వ్యవహరిస్తుంది? ఘర్షణలకు పాల్పడిన వారిపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారు? అనే దాని గురించి అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు డీసీపీ చెప్పారు. మాబ్ ఆపరేషన్ డ్రిల్ లో ఓ వైపు ప్లకార్డులు చేతపట్టిన ఆందోళనకారులు, అల్లరి మూకలు మరోవైపు వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేసేందుకు మొదటగా హెచ్చరికలు



వినకపోతే మెజిస్ట్రేట్ అనుమతి, ఉన్నతాధికారుల అనుమతితో భాష్పవాయువు ప్రయోగించడం, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ వారిపై ప్రయోగించడం, ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షించుకుంటూ లాఠీ ఛార్జీ చేపట్టడం, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్ చేయడం అప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ చేయడం వంటివి ఆర్ ఎస్ఐ శివ కుమార్, హెడ్ కానిస్టేబుల్ రఫీ లు సివిల్ సిబ్బందితో ప్రాక్టిస్ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో




గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, రవీందర్ రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, గోదావరిఖని సబ్ గోదావరిఖని ఎస్ఐ రమేష్, భూమేష్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, మానస, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, అంతర్గం ఎస్ఐ వెంకట్, ఆర్ఎస్ఐ శివ కుమార్, సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మేడే పోరాట స్ఫూర్తితో

## నాలుగు లేబర్ కోడుల రద్దుకై పోరాడుదాం!

### కామ్రేడ్ చిలుక శంకర్ ఐ.ఎఫ్.టి.యు జిల్లా ఉపాధ్యక్షులు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**




ఎన్టీపీసీ ఐఎఫ్టియు కార్యాలయంలో 139 వ మేడే వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా లికామ్రేడ్ చిలుక శంకర్ ఐఎఫ్టీయు జిల్లా ఉపాధ్యక్షులులి హాజరై మాట్లాడుతూ కార్మికవర్గం పనిగంటలు తగ్గింపు డిమాండ్ మార్క్స్ జీవిత కాలంలో మొదట యూరోప్ కార్మికవర్గం 1886. చికాగో కేంద్రంగా పెట్టుబడిదారీ వర్గం మీద పనిగంటలు తగ్గింపు కై శ్రామిక వర్గం తిరుగుబాటు బావుటా! ఎగురవేసిందన్నారు. ఆరుగురు కార్మికుల అమరత్వం, ఏడుగురికి ఉరిశిక్ష, నలుగురికి ఉరితీతలతో చరిత్రకెక్కిందన్నారు. 1889 లో ఎంగెల్స్ చొరవతో జరిగిన సోషలిస్టు ఇంటర్నేషనల్ "మే" ఒకటి అంతర్జాతీయ శ్రామిక దీక్షా దినంగా ప్రకటించిందన్నరు. నాటి నుండి నేటి వరకు కార్మికవర్గం పోరాట దినంగా పాటిస్తున్నారని లిమేడేలి లిని సృష్టించిన నాటి వీర చికాగో కార్మికవర్గానికి జేజేలు,లి లిఅమరవీరులకు విప్లవ జోహార్లులి లిమేడేలి విప్లవ స్ఫూర్తితో ప్రపంచ కార్మికవర్గం, భారత కార్మికవర్గం హక్కులు, సౌకర్యాలు, వేతనాలపై పోరాటాలు చేసిందని వారి పోరాట ఫలితమే నేడు కార్మికవర్గం అనుభవించే ఈపాటి కార్మిక చట్టాలున్నాయన్నారు. లికార్మికుల హక్కులను కాలరాసే ప్రభుత్వాలపై రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని కార్మికులు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, పోరాటాలకు సిద్ధం కావాలని 139వ మేడే ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారులినాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి గత కార్మిక చట్టాల్ని కొనసాగించాలని ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు స్కీం వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని తదితర డిమాండ్ల కోసం 139 వ లిమేడేలి ప్రత్యేకంగా ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపునిచ్చిందన్నారు ఈ కార్యక్రమంలో మహిళా కార్మికులు కనక లక్ష్మి, రజిత, లక్ష్మి, రాజేశ్వరి, జి శంకరమ్మ, భీమమ్మ, జి పద్మ, కే దేవమ్మ, కే పద్మ, వరలక్ష్మి. లతో పాటు పాల్గొన్నారు.

# మత్స్యకారుల హక్కులకై ఐక్యంగా ఉద్యమించాలి

**జఫర్ గడ్,ఏప్రిల్26,అక్షరం న్యూస్:**

జఫర్గడ్ మండల కేంద్రంలో శనివారం పెద్దమ్మ దేవాలయ ప్రాంగణంలో మండలంలో ఉన్న అన్ని మత్స్యకార సొసైటీ సభ్యులచే మండల సదస్సు నాయిని రామస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మునిగెల రమేష్ తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నెబోయిన బిక్షపతి హాజరై మాట్లాడారు. మత్స్యకారులంతా తమ సమస్యల కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో మత్స్య కారులు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యల కోసం ప్రభుత్వాలు ప్రత్యేక రుణాలు మంజూరు చేయాలని కోరారు మత్స్యకారులంతా చైతన్యమంతమై రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు కేంద్ర ప్రభుత్వం ఎన్సీడీసీల ద్వారా సొసైటీలకు రుణాలు అందించాలని కోరారు. బీసీ కులగణనతో మత్స్య కారులకు మేలు చేకూరుస్తుందని అన్నారు. ఇంకా గ్రామాలలో చదువుకున్న యువత ముందుకు రావాలని కోరారు ఈ సందర్భంగా తెలంగాణ




మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మునిగెల రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత చేప పిల్లల పథకం మత్స్యకారులకు నిరుపయోగంగా మారుతుందని 30 సిడ్ కూడా అందడం లేదని అన్నారు. దానికి బదులు సొసైటీలకు నగదు చెక్కులు అందజేయాలని డిమాండ్‌లి చేశారు. చేపల ఉత్పత్తి చేస్తున్న మత్స్యకారులకు మార్కెట్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని జఫర్గడ్ మండల కేంద్రంలో అధునాతన చేపల మార్కెట్ ను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మత్స్య కార్మిక సంఘం నాయకులు చౌనబోయిన సోమనరసయ్య,పాక నరసయ్య,చిక్కుడు రామచంద్రు,సింగారపు వెంకటయ్య,మట్టిపల్లి బుచ్చయ్య ,నీల నరసయ్య, చెన్నూరి రాజు,చెన్నూరి పాపయ్య,కాట కృష్ణ,యాతం శ్రీను,అన్నెపు రమేష్,నీల స్వదేశ్,సింగారపు రాజు, వివిధ సొసైటీ ఉపాధ్యక్షులు కార్యదర్శులు డైరెక్టర్లు సభ్యులు పాల్గొన్నారు.

# మెనూర్ గ్రామంలో అంబెడ్కర్ జయంతి ఘనంగా నిర్వహణ

**మద్నూర్ /ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో అంబెడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామ అంబెడ్కర్ అధ్యక్షుడు కాటమోడే శ్రావన్ ఆధ్వర్యంలో గ్రామస్తులు భక్తి శ్రద్ధ తో నిర్వహించారు. ఉదయం గ్రామస్తులు ఆయా పార్టీల నాయకులు కలిసి కట్టుగా అంబెడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి జయంతి నిర్వహించడం జరిగింది. మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, మాజీ సర్పంచ్ విట్టల్ గురూజీ, గంగారాం మారేపల్లి, గోవింద్, మద్నూర్ మాజీ సర్పంచ్ దరస్వర్ సురేష్, కంచిన్ హన్మాండ్లు, రైస్ ఖాన్, సాభ్దే చందర్, కామట్ వార్ సాయి బాబా , గ్రామ యువకులు పూల మాలలు వేసి జయంతి నిర్వహించారు. గ్రామ అంబెడ్కర్ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ మాట్లాడుతూ డాక్టర్ బాల సాహెబ్ అంబెడ్కర్ సూచించినటువంటి అడుగుజాడలాలో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. యువత మంచి మార్గాన్ని అనుసరించాలని, చదువును ఒక బ్రహ్మ అస్త్రంగా లబ్ధిపోంది ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలని కోరారు. చెడు అలవాట్లకు దూరం, మద్యం, మాదక ద్రవ్యల కు దూరంగా ఉండాలని కోరారు. చదువు పట్ల ఆసక్తి చూపి



ఉన్నత చదువులు చదవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో విద్యకు మొదటి ప్రాధాన్యత కల్పించడం తో పాటు ఇంటిగ్రేడ్ గురుకులాలు నియమించి అన్ని వర్గాలకు సమూచిత స్థానం కల్పించడం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం పూట గ్రామ అంబెడ్కర్ యువజన యువకులు, పెద్దలు, మహిళలు అంబెడ్కర్ జయంతి ర్యాలీ ఘనంగా నిర్వహించి జయంతి ఉత్సవాలు భక్తి శ్రద్ధ తో నిర్వహించడం జరిగింది.

## రాజ్య పురస్కార్ సర్టిఫికెట్లు సాధించిన విద్యార్థినులు

### - అభినందించిన పెద్దపల్లి డీసీపీ కరుణాకర్



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 26 అక్షరం న్యూస్**

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ ట్రైనింగ్ సెంటర్ జీడిమెట్ల హైదరాబాద్ లో జనవరి 6 వ తేది నుంచి 10 వ తేది వరకు నిర్వహించిన రాజ్య పురస్కార్ టెస్టింగ్ క్యాంప్ ఫర్ గైడ్స్ లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన పోలవేని విష్ణు ప్రియ అల్లెంకి మహాలక్ష్మి 9 వ తరగతి కొత్తపల్లి వైశాలి 10 వ తరగతి మరియు నేరెళ్ళ లాస్య ప్రియ 8వ తరగతి లు రాజ్యపురస్కర్ టెస్టింగ్ క్యాంప్ లో ప్రతిభని చూపి రాష్ట్రపతి గైడ్ అవార్డ్ కు అర్హత సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా పెద్దపల్లి డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ విద్యార్థులలో దేశ భక్తి సేవాభావం క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగాన్ని పాఠశాలలో ఏర్పాటు చేసిన గాయత్రి విద్యా సంస్థల యాజమాన్యాన్ని ప్రశంసిస్తూ రాష్ట్రపతి గైడ్ అవార్డ్ కి అర్హత సాధించిన గైడ్స్ విద్యార్థినులకు సర్టిఫికెట్లు ప్రదానం చేసి వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ స్రవంతి పాల్గొన్నారు

# ఎన్టిపిసి లేబర్ గేటు వద్ద సిఐటియు కరపత్రాల పంపిణీ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

2025 మే 1న జరిగే 139వ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేని విజయవంతం చేయాలని సీఐటీయూ అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాంసాని శంకర్ కార్మికులకు శనివారం పిలుపునిచ్చారు. ఎన్టిపిసి ప్లాంట్ గెట్ 2 వద్ద యూనియన్ ఆధ్వర్యంలో 139 వ మేడే విజయవంతం చేయాలని కార్మికులకు కరపత్రాల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 138 ఏళ్ల క్రితం కార్మికులు సాగించిన వీరోచిత పోరాటాల ఫలితంగానే ప్రపంచ కార్మిక వర్గానికి 8 గంటల పని విధానం,హక్కులు దక్కాయని, మేడే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సాంకేతం, కార్మిక వర్గ చైతన్యానికి ప్రతిరూపం, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా వేలాది గొంతుకలు ఒకటైన కాలానికి నిలువెత్తు సాక్షమని తెలిపారు. యూనియన్ ఆధ్వర్యంలో జరిగే 139 వ మేడే ను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యూనియన్ నాయకులు దండ రాఘవరెడ్డి, కే రాజ్ కుమార్, చంద్రమౌళి, పరమేష్,ప్రభాకర్, వెంకన్న, కే శ్రీనివాస్, సంపత్, బి చక్రవర్తి, బి శ్రీనివాస్, బి, వెంకటేశం, బి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

### -సీ.ఎన్.సీ క్రికెట్ సమ్మర్ కప్ -ఆర్జీ-3 స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ రెడ్డి




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 26 అక్షరం న్యూస్:**

క్రీడలతో మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని ఆర్జీ-3 స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ కేవీ నరసింహ రెడ్డి అన్నారు. సెంటినరీ కాలనీ రానీ రుద్రమదేవి స్టేడియంలో శనివారం సీ.ఎన్.సీ సమ్మర్ క్రికెట్ కప్ అండర్-14, మరియు 16 పోటీలను ఆయన ప్రారంభించారు. వేసవి కాలంలో విద్యార్థులకు సెలవులు ఉన్న దృష్ట్యా క్రీడలపై దృష్టి సారించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ప్రతీ రోజు గ్రౌండ్ కు వెళ్లాలని,తనకు తోచిన రీతిలో వ్యాయామం చేయాలని కోరారు. వీళ్ళపై ఎంత దృష్టి సారిస్తారు విద్యపై కూడా అంతకన్నా రెట్టింపు దృష్టి సారించాలని సూచించారు. స్థానిక టీం కెప్టెన్ పల్లె.సాక్షిత్ రావు ఆధ్వర్యంలో పోటీలు జరగగా, ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారుడు అగ్గి నాగరాజు, సీనియర్ జర్నలిస్టు పీవీరావు, స్థానిక నాయకులు తన్నీరు ప్రదీప్,మైలరం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కెసిఆర్ బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడా..?

**లేదా టిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడా..?**

**-కెసిఆర్ తెలంగాణ ప్రజలకు స్పష్టత ఇచ్చి రజతోత్సవ బహిరంగ సభకు వెల్లాలి**

**-సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి**



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్):**

కెసిఆర్ జాతీయ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడా..! లేదా టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడా కెసిఆర్ తెలంగాణ ప్రజలకు స్పష్టత ఇచ్చి రజతోత్సవ బహిరంగ సభకు వెల్లాలని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పీకే మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణం శివనగర్ లోని తన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ని బీఆర్ఎస్ పార్టీ గా పేరు మార్పిడి చేసి మూడు సంవత్సరములు గడుస్తున్నదని ఇప్పుడు రజతోత్స జరుపుకోవడం బిఆర్ఎస్ కా టిఆర్ఎస్ కా తెలంగాణ ప్రజలకు స్పష్టత ఇచ్చి వరంగల్ బహిరంగ సభకు వెల్లాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ఏర్పడిన తర్వాత వివిధ రాష్ట్రాల్లో అధ్యక్షులను ఏర్పాటు చేసి అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయి పార్లమెంట్ ఎన్నికలలో గుండు సున్న రావడంతో వివిధ రాష్ట్రంలో పార్టీ దుకాణం క్లోజ్ అయిందని ఎద్దేవ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరములలో లక్షల కోట్ల దోచుకున్న రూపాయలతోనే రజతోత్సవ సభను ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. కెసిఆర్ 16 నెలలలో ప్రతిపక్ష హెూదాలో ఉండి తెలంగాణ ప్రజల సమస్యలు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు టిఆర్ఎస్ పార్టీయా బిఆర్ఎస్ పార్టీయా నాయకులు కార్యకర్తలు ప్రజలు తికమకలో ఉన్నారని అన్నారు. రజతోత్సవ సభ అయిన తర్వాత హరీష్ రావును కవితను మరికొంత మంది పార్టీ నాయకులను కేటీఆర్ బిఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంచే అవకాశం ఉన్నదని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప, పార్టీ జిల్లా అధ్యక్షులు కాముని వనిత, ఆడెపు చంద్రకళ, వైద్య శివప్రసాద్, కత్తెర దేవదాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# సారే కావాలి మళ్లీ కారే రావాలి అంటూ కదిలిన ఏన్కూర్ మండలం ప్రజలు..

**కేసీఆర్ పాలనలో పల్లెల్లో ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకం చేరింది ..**

**కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో స్పష్టమైన వ్యతిరేకత కనిపిస్తుంది..**

**ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే గులాబీ తుపానులో హస్తం కొట్టుకుపోతుంది..**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 26/ వైరా (అక్షరంన్యూస్)**

ఏన్కూర్ మండలం కేంద్రంలో నందు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి అనంతరం బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబుకేసీఆర్ పాలనలో పల్లెల్లో ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు చేరాయని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు తెలిపారు. ఏన్కూర్ మండలం కేంద్రంలో నందు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో అధికారం లోకి వచ్చి వాటి అమలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో స్పష్టమైన వ్యతిరేకత కనిపిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రం లో ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే గులాబీ తుపాను లో హస్తం కొట్టుకుపోతుందన్నారు. హస్తం పాలనలో అన్ని వర్గాల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా మాయ మాటలు చెప్పి రైతన్నలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. పార్టీ జెండా కార్యక్రమానికి ప్రతి గ్రామంలో నుంచి పార్టీ శ్రేణులతో పాటుగా, యువత ,రైతులు పెద్ద ఎత్తున పాల్గొని పార్టీకి జన నిరాజనం పలికారు. ఈ కార్యక్రమంలో ఏన్కూర్ మండలం నాయకులు పొన్నం హరికృష్ణ, రేపలవాడ బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు భూక్యా ధర్మ, భూక్యా వినోద్ కుమార్, యువజన పార్టీ అధ్యక్షుడు ఎస్కె బాజీ, ఏన్కూర్ మండలం అధ్యక్షుడు మైనార్టీ అధ్యక్షుడు చాంద్ పాషా, కాకటి దావీద్, పమ్మి శ్రీకాంత్, భూక్యా రాజేష్ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల లో సి ఎస్ సి హెల్త్ కేర్ జిల్లా ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు



**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 26(అక్షరం న్యూస్)**

లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా 50 రకాల వైద్య పరీక్షలు చేసిన సిఎస్సి హెల్త్ కేర్ పెద్దపెల్లి వైద్యాధికారులు ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రం గ్రామపంచాయతీ ఆవరణలో లేబర్ కార్డు ఉన్నవారికి ఉచితంగా 50 రకాల వైద్య పరీక్షలు క్యాన్సర్ హెచ్ ఐ వి థైరాయిడ్ బిపి కిడ్నీ కొలెస్ట్రా తదితర పరీక్షలు నౌండ్ల రాకేష్ సి. ఎస్. సి. హెల్త్ కేర్ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో 20 మందికి పైగా పరీక్షలు నిర్వహించినారు. లేబర్ కార్డు ఉన్న వారందరికీ సంవత్సరానికి ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని రాకేష్ తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శి చంద్రారెడ్డి మాట్లాడుతూ లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది భూసారపు రాజు ,గడ్డం రాజు వైద్య పరీక్షల కోసం వచ్చిన వారు తదితరులు ఉన్నారు.

# తన దేశ పౌరులపై యుద్ధం చేయడం ప్రపంచంలో ఎక్కడా లేదు..

**దండకారణ్యంలో ఆదివాసులపై సైనికులు యుద్ధం చేయడం అప్రజాస్వామికం..**

**కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి..**

**రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శాంతి ప్రదర్శన ర్యాలీ..**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 26 (అక్షరంన్యూస్)**




తన దేశ పౌరులపైన యుద్ధం చేయడం ప్రపంచంలో ఎక్కడా లేదని, దండకారణ్యంలో ఆదివాసులపై సైనికులు యుద్ధం చేయడం అప్రజాస్వామికమని, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం శాంతి ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ... మధ్య భారతదేశంలోని దండకారణ్యంలో 'ఆపరేషన్ కగార్' ను వెంటనే ఆపివేయాలని, ఆదివాసులపై జరుగుతున్న మారణహెూమాన్ని, దాడిని నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. గత నాలుగు రోజులుగా కర్రిగుట్టలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో కేంద్ర పారా మిలిటరీ బలగాలు వివిధ రాష్ట్రాల బలగాల ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న ఆపరేషన్ను వెంటనే వెనక్కి పంపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం మన్నారు. తన దేశ పౌరులపైన యుద్ధం చేయడం ప్రపంచంలో ఎక్కడా లేదని దేశ సరిహద్దుల్లో ఉండాల్సినటువంటి సైనికులు దండకారణ్యంలో ఆదివాసులపై యుద్ధం చేయడం అప్రజాస్వామీకం అన్నారు. మరొక ప్రక్క ప్రభుత్వంతో శాంతి చర్చలు జరపడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే మావోయిస్టులు ప్రకటించారు కానీ ప్రభుత్వ వైపు నుంచి సానుకూలమైన స్పందన రాకపోవడం వెనుక కార్పొరేట్ శక్తులు, బహుళ జాతి కంపెనీలు ఉన్నాయన్నారు. ఈ దేశ సంపదను కాపాడుకోవడం కోసం ఆదివాసులకు మద్దతుగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణను పాటించి శాంతి చర్చలు జరపాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త రవి మారుత్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి విక్రమ్, ఎర్ర శ్రీనివాస్, సిపిఐ జిల్లా నాయకులు సింగు నరసింహారావు, పోటు కళావతి, శివరామకృష్ణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు, సర్దార్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కార్యదర్శి స్వర్ణ సుబ్బారావు, బీఎస్పీ జిల్లా కార్యదర్శి నాగరాజు, తెలంగాణ పీపుల్ జేఏసీ జిల్లా కన్వీనర్ దేవిరెడ్డి విజయ్, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి చిర్ర రవి, జిల్లా నాయకులు కె.వెంకటేశ్వర్లు, టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర నాయకులు బాబురావు, తాళ్లూరు వేణు, రాష్ట్ర నాయకులు విజయ్, సామాజిక ఉద్యమకారులు అరవపల్లి విద్యాసాగర్, గుంతేటి వీరభద్రం, పేల్లూరి విజయ్ కుమార్, బీసీ సంఘం నాయకులు పెరుగు వెంకటరమణ, విద్యావంతుల వేదిక జిల్లా నాయకులు అజిత్ పాషా, నరేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మస్తాన్, దాసరి శ్రీను, దశరథ చావ రమేష్, రవి, సుభాను, కళ్యాణం వెంకటేశ్వరరావు, పరకాల లక్ష్మి, గాంధీ, మోహన్ రావు, ముస్లిం జేఏసీ నాయకులు అబ్దుల్ రెహమాన్,పాషా తదితరులు పాల్గొన్నారు.

# 139వ మే డేను జయప్రదం చేయండి..

**టియుసి ఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు**




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 26 /తల్లాడ ( అక్షరంన్యూస్)**

కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వానికి గురి చేసే విధంగా ఆర్ఎస్ఎస్ బిజెపి సర్కార్ 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చే విధానానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం 139 వ మే డే ను జరపాలని టియుసి ఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. తల్లాడలో శనివారం 139 వ మేడే పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూార్మికులు కొట్లాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను రద్దుచేస్తూ, పనిగంటలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 12 గంటలుగా మార్చుటకు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని విమర్శించారు. నేడు దేశంలో అసంఘటితరంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వారికి కనీసం పని భద్రత, ఎలాంటి సౌకర్యాలు లేవని,అయినప్పటికీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారు నికృష్టమైన జీవితం కొనసాగిస్తున్నారని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ ల అమలు వల్ల కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారబోతునందున కార్మిక వర్గం పోరాడాలని పిలుపు నిచ్చారు. కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ స్కీమ్ వర్కర్ల ను క్రమబద్ధీకరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలను ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.లిటియుసిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లామియామాట్లాడుతూలిమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను దేశ కార్మిక వర్గం నిర్వహిస్తుందని ఈ సమ్మెలో కార్మికులు,ఉద్యోగులు,అన్ని తరగతుల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. నేడు దేశంలో ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో అమాయక గిరిజన ప్రజలను కాల్చి చంపుతున్నారని, దేశ ఖనిజ సంపదను అంబానీ ఆదానీలకు దోచిపెట్టడానికి బిజెపి సర్కార్ పూనుకున్నదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ తల్లాడ ఏరియా కమిటీ అధ్యక్షులు పటాన్ నాగుల్ మీరా నాయకులు జి వెంకటేశ్వర్లు కిషోర్ నాగయ్య సురేష్ రామకృష్ణ వెంకటి గోసవీడు నాగేశ్వరరావు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రంధి ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు..

**వైరా బస్టాండ్ లో మజ్జిగ పంపిణీ..**

**ప్రారంభించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 26 /తల్లాడ (అక్షరంన్యూస్)**

వైరా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత అభిమాన సంఘ రాష్ట్ర నాయకుడు గ్రంధి ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైరా బస్టాండ్ లో 250 లీటర్ల మజ్జిగను వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ చేతులు మీదుగా పంపిణీ చేశారు అనంతరం రాందాస్ నాయక్ మాట్లాడుతూ యువ నాయకుడు గ్రంధి ప్రవీణ్ 26 పుట్టినరోజు జరుపుకోవడం సంతోషదాయకమని ఇటువంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని పేదలకు నిరుపేదలకు సహాయం అందించాలని మనిషి సంపాదించిన దానిలో కొంత సమాజానికి సేవ చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం గ్రంధి ప్రవీణ్ కు స్వీట్స్ తినిపించి ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా వాసవి క్లబ్ అధ్యక్షుడు రాయల నాగేశ్వరరావు సెక్రెటరీ జీవివి రవికుమార్ కోశాధికారి మైలవరపు శ్రీనివాసరావు వాసవి క్లబ్ జిల్లా రీజనల్ ఆఫీసర్ శ్రీలత జిల్లా వాసవి క్లబ్ నాయకులు పెనుగొండ ఉపేందర్ రావ్ తాటికొండ రాము కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి నాగి బోర్ర రాజశేఖర్ కట్ల రంగారావు ఎదునూరి సీతారాములు కట్ల సంతోష్ పొదిలి హరినాథ్ మిట్టపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ఉత్తమ సేవలకు అత్యున్నత పురస్కారం

**ఎస్ఐ ఉపేందర్, కానిస్టేబుల్ సంపత్ కు నగదు రివార్డ్**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

విధి నిర్వహణ లో ఉత్తమ సేవలకు అత్యుత్తమ పురస్కారం లభించింది. గంజాయి కేసులో నిందితుడు ఎస్ఆర్ఎస్ పి కెనాల్ లో దూకి పారిపోతుండగా ప్రాణాలకు తెగించి కెనాల్ లో దూకి నిందితుడిని పట్టుకొని గంజాయిని స్వాధీనం చేసుకున్న రామగుండం కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ఎస్సై యు. ఉపేందర్ కు రాష్ట్ర డిజిపి జితేందర్ నగదు రివార్డు అందజేశారు. శనివారం హైదరాబాదులోని డిజిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ఉపేందర్, కానిస్టేబుల్ సంపత్ లకు నగదు రివార్డ్ అందజేశారు. విధి నిర్వహణలో నిందితుడిని ప్రాణాలకు తెగించి పట్టుకున్నందుకు డిజిపి జితేందర్ తో పాటు నార్కోటిక్స్ ఏడిజి సందీప్ శాండిల్య ఎస్సై ఉపేందర్ ను ప్రత్యేకంగా అభినందించారు.లిరివార్డ్ లు అందుకున్న టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ఉపేందర్, కానిస్టేబుల్ సంపత్ లకు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.లిఈ కార్యక్రమంలో ఏడీజీ లా అండ్ ఆర్డర్ మహేష్ భగవత్, ఏడిజి పర్సనల్ అనిల్, నార్కోటిక్స్ ఎస్పీ చెన్నూరి రూపేష్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల దీక్ష దినం మేడేలో పాల్గొందాం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మే 1న జరిగే 139 వ మేడే ప్రపంచ కార్మిక దినోత్సవంలో మున్సిపల్ కార్మికుల న విజయవంతం చేయాలని మే డే కరపత్రాలను రామగుండం పట్టణంలో మున్సిపల్ కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి ఎం రామాచారి మాట్లాడుతూ కార్మిక హక్కుల దీక్ష దినం మేడేలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అమరవీరుల స్ఫూర్తితో పోరాడిసారధించుకున్న కార్మిక చట్టాన్ని కాపాడుకోవాలని, కార్మికుల ఉద్యోగ భద్రత కనీస వేతనం రూ 26,000/ నిర్ణయించాలని , కార్మికుల్ని కట్టు బానిసలుగాగా మార్చే మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని తదితర డిమాండ్లతో మే20 న కార్మిక సంఘాలు తలపెట్టిన జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఏం రామాచారి, కే తిరుపతి, కౌసల్య అనూష మంజుల, అవినాష్, సారయ్య, కనక లక్ష్మి పాల్గొన్నారు.


# కర్ణాటకలో టెకీల పని గంటల పెంపు ప్రతిపాదన.. వ్యతిరేకిస్తున్న ఉద్యోగ సంఘాలు



బెంగళూరు: ఐటీ రంగంలో పనిచేసే ఉద్యోగుల పని గంటలు పెంచే ప్రతిపాదనపై కర్ణాటక ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఇందుకోసం కర్ణాటక షాప్స్ అండ్ కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్, 1961లో కొన్ని మార్పులు చేయాల్సిఉంటుంది. ఈ ప్రతిపా దనపై ట్రేడ్ యూనియన్ల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈమేరకు కర్ణాటక స్టేట్ ఐటీ/ ఐటీ ఆధారిత సేవలు అందించే ఉద్యోగుల సంఘం (కేఐటీయూ) ప్రతినిధులు కార్మిక శాఖ మంత్రి సంతోష్‌లాడ్‌ను కలిసి తమ వ్యతిరేకతను తెలియజేశారు. ప్రతిపాదనల ప్రకారం ఐటీ/ఐటీఈఎస్/ బీపీఓ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు రోజులో 12 గంటలకు మించి పని చేసేందుకు కొత్త బిల్లు అనుమతిస్తుంది. రోజులో గరిష్ఠంగా 14 గంటల చొప్పున పని చేయడానికి వీలు కల్పిస్తుంది. ప్రస్తుతం ఓవర్‌టైమ్‌తో కలిపి గరిష్ఠంగా 10 గంటలు మాత్రమే పని చేయించేందుకు అనుమతి ఉంది. అయితే, వరుసగా మూడు నెలల్లో ఉద్యోగి చేత 125 గంటలకు మించి అదనపు గంటలు పని చేయించుకోకూడదన్నది ఇందులోని మరో కీలక అంశం. పని గంటల పెంపునకు సంబంధించిన ప్రతిపాదనలు వచ్చాయని, దీనిపై చర్చలు ఇంకా నడుస్తున్నాయని కార్మిక శాఖ మంత్రి 'ది హిందూ'తో పేర్కొన్నారు. దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. ఈ ప్రతిపాదనను ఉద్యోగ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఉద్యోగి రోజులో గరిష్ఠంగా ఎన్ని గంటలు పని చేయాలనే దానిపై కటాఫ్ అంటూ ఏదీ లేదని కేఐటీయూ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు. 125 గంటల గరిష్ఠ పరిమితి వల్ల కంపెనీలు ఉద్యోగులతో తమకు కావాల్సిన రోజులు/ వారాల్లో నిర్దిష్ట పరిమితికి లోబడి పని చేయించుకునే అవకాశం ఉందని చెప్పారు. ప్రస్తుతం వారంలో 48 గంటలకు మించి పని చేయించకూడదని కార్మిక చట్టాలు చెబుతున్నాయన్నారు. పని గంటల పెంపు వల్ల ఉద్యోగులు మరింత మానసిక, శారీరక ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తంచేశారు. అయితే, విస్తృత స్థాయిలో సమావేశం ఏర్పాటుచేస్తామని కార్మిక శాఖ మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.

# బిజినెస్

## మా ఐటీ సేవలను మెరుగుపరచండి మహాప్రభో!.. కేంద్రానికి ఈపీఎఫ్‌వో ఆఫీసర్ల వినతి



దిల్లీ: ఉద్యోగుల భవిష్య నిధి సంస్థకు చెందిన వెబ్‌సైట్లో నిత్యం సమస్యలు వెంటాడుతూనే ఉంటాయి. సాంకేతిక అవరోధాల కారణంగా నిత్యం యూజర్ల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. ఇదే అంశంపై తాజాగా ఈపీఎఫ్‌వో ఆఫీసర్ల అసోసియేషన్ కేంద్రానికి లేఖ రాసింది. ఈపీఎఫ్‌వో ఐటీ మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరింది. ఈ వ్యహారంలో కార్మిక శాఖ మంత్రి జోక్యం చేసుకోవాలంటూ ఇటీవల కార్మిక శాఖకు ఓ లేఖ రాసింది. ఈపీఎఫ్ ఐటీ వ్యవస్థలో సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, ఐటీ మ్యాన్ పవర్‌ను అప్‌గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి రాసిన లేఖలో అసోసియేషన్ కోరింది. ఐటీ వ్యవస్థలో లోపాల మూలంగా ఇటు ఈపీఎఫ్ సభ్యులతో పాటు అటు ఈపీఎఫ్ సేవలపైనా తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొంది. ఇటీవల కాలంలో ఈ సమస్య మరింత తీవ్రంగా మారిందని, రోజువారీ కార్యకలాపాలు కొనసాగించడం కూడా కష్టంగా మారిందని తెలిపింది. మరీ ముఖ్యంగా ఈపీఎఫ్‌వో సేవలకు పునాదిలా భావించే అప్లికేషన్ సాఫ్ట్‌వేర్ ఇటీవల కాలంలో తరచూ మొరాయిస్తోందని అసోసియేషన్ కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లింది. చందాదారులు క్లెయిమ్‌లను ఈ వేదికగానే తమ ప్రాంతీయ కార్యాలయాలు పరిష్కరిస్తుంటాయని, గత కొన్ని వారాలుగా ఈ అప్లికేషన్‌లో పరిస్థితి మరింత దిగజారిందని తెలిపింది. నెమ్మదిగా పనిచేయడమే కాకుండా.. ఒక్కోసారి పూర్తిగా లాగౌట్ అయిపోతూ ఉంటుందని తెలిపాయి. ఈ అప్లికేషన్ సాఫ్ట్‌వేర్‌కు సమగ్ర ప్రక్షాళన అవసరం అని ఆఫీసర్ల సంఘం అభిప్రాయపడింది. చాలాకాలంగా ఈ డిమాండ్ ఉన్నా.. ఎప్పటికప్పుడు ఈ అంశం వాయిదా పడుతోందని గుర్తుచేసింది. ఓ వైపు ఐటీ శాఖ అత్యాధునిక టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ఉండగా.. ఈపీఎఫ్‌వో మాత్రం ఈ విషయంలో చాలా వెనుకంజలో ఉందని పేర్కొంది.

## హెచ్‌డీఎస్ బ్యాంక్ లాభం ?16474 కోట్లు.. కోటక్ బ్యాంక్ లాభం 79% జంప్




ముంబయి: ప్రైవేటు రంగానికి చెందిన బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. జూన్ 30తో ముగిసిన త్రైమాసికంలో 33.17 శాతం వృద్ధితో రూ.16,674.85 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే సమయంలో నికర లాభం రూ.12,370 కోట్లుగా ఉంది. స్టాండలోన్ పద్ధతిలో రూ.16,174 కోట్ల లాభాన్ని నమోదు చేసినట్లు బ్యాంక్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. బ్యాంక్ మొత్తం ఆదాయం రూ.57,816 కోట్ల నుంచి రూ.83,701 కోట్లకు పెరిగింది. ప్రొవిజన్లు రూ.2,860కోట్ల నుంచి రూ.2602 కోట్లకు తగ్గాయి. నిరర్థక ఆస్తులు 1.24 శాతం నుంచి 1.33 శాతానికి పెరిగాయి. కోటక్ 79 శాతం వృద్ధి: ప్రైవేటు రంగానికి చెందిన కోటక్ మహీంద్రా బ్యాంక్ తొలి త్రైమాసికంలో రూ.7448 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది రూ.4,150 కోట్లతో పోలిస్తే ఈ మొత్తం 79 శాతం అధికం కావడం గమనార్హం. కోటక్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలో 70 శాతం వాటాల విక్రయం నికర లాభం పెరగడానికి కారణమైంది. స్టాండలోన్ పద్ధతిన నికర లాభం రూ.3452 కోట్ల నుంచి 81 శాతం వృద్ధితో రూ.6250 కోట్లకు పెరిగినట్లు బ్యాంక్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. యెస్ బ్యాంక్ తొలి త్రైమాసికంలో స్టాండలోన్ పద్ధతిన రూ.502.43 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.342.52 కోట్లతో పోలిస్తే 47 శాతం వృద్ధి నమోదైంది. ప్రభుత్వరంగానికి చెందిన యూనియన్ బ్యాంక్ నికర లాభం 13.7 శాతం వృద్ధితో రూ.3679 కోట్లుగా నమోదైంది. నికర వడ్డీ ఆదాయం 6.5 శాతం పెరిగి రూ.9412 కోట్లుగా ఉంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## అందానికి.. బొప్పాయి గింజలు



బొప్పాయి గింజల్లో పుష్కలంగా ఉండే ఎంజైమ్స్ చర్మకణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. కెరొటిన్ ఉత్పత్తికి తోడ్పడతాయి. చర్మసౌందర్యాన్ని పెంపొందించే ఔషధగుణాలు వీటిలో మెండుగా ఉంటాయి. చెంచా బొప్పాయి గింజలను మిక్సీలో మెత్తగా చేయాలి. ఇందులో చెంచా చొప్పున కొబ్బరినూనె, తేనె, నాలుగైదు చుక్కల విటమిన్ సీ ఆయిల్ కలిపి ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి 10 నిమిషాలు ఆరనిచ్చి గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఆపై రెండు చుక్కల కొబ్బరినూనెతో ముఖాన్ని మృదువుగా మర్దన చేస్తే చాలు. యాంటీ ఆక్సిడెంట్లు మెండుగా ఉండే ఈ గింజల లేపనం చర్మానికి మాయిశ్చరైజర్‌గా పనిచేసి, మృదుత్వాన్ని అందిస్తుంది. యాంటీ ఏజింగ్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ముఖంపై గీతలను రానీయవు. కొలాజెన్‌ని పెంచుతాయి. ప్రొటీన్లు, విటమిన్లు సహా ఐరన్, క్యాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉండటంతో ముఖాన్ని ఆరోగ్యంగా మెరిసేలా చేస్తాయి. వృద్ధాప్యఛాయలను దరి చేరనివ్వవు. వారానికి రెండు మూడుసార్లు వేసే ఈ లేపనంతో మెరు పులీనే ముఖారవిందాన్ని సొంతం చేసుకోవచ్చు. స్క్రబింగ్‌గా. .ముం దుగా రెండు చెంచాల బొప్పాయి గింజలను మిక్సీలో గరుకు మిశ్ర మంగా చేసుకోవాలి.



## టమాటా పొడి ఇలా తయారుచేసుకోండి..

### ఏ కూరలో వేసినా టేస్ట్ అదిరిపోతుంది..

**టమాటా పొడి తయారీ విధానం :**

ముందుగా తాజాగా ఉన్న టమాటాలను తీసుకోండి. మరీ పచ్చిగా ఉండకూడదు. అలాగని బాగా పండిపోయిన టమాటాలను ఎంచుకోకండి. మధ్యస్థంగా అంటే కాస్త దోరగా, పండినా మెత్తబడని టమాటాలను తీసుకోండి. టమాటాలను నీళ్లలో వేసి శుభ్రంగా కడిగిన తర్వాత తడిలేకుండా చూసుకోవాలి. శుభ్రమైన బట్టతో ప్రతి టమాటాను జాగ్రత్తగా తుడిచి పొడిగా ఉన్న వస్త్రంపై వేసి తేమ పోయేవరకూ ఆరనివ్వాలి. తడి ఆరిపోయాక టమాటాలను ముక్కలుగా తరిగి ఎండలో ఎండబెట్టాలి. రాత్రవగానే ఇంట్లోనే ఫ్యాన్ గాలికి ఉంచాలి. ఇలా ఈ టమాటా ముక్కలు పూర్తిగా ఒరుగుల్లా ఎండిపోయేవరకూ ఎండలో ఎండబెట్టాలి. టమాటా ముక్కను పట్టుకుని విరిచి చూస్తే మీకే అర్థమవుతుంది. టమాటా ముక్కలు ఎండిపోయాయని నిర్ధారణ అయ్యాక వీటిని మిక్సీ జార్‌లో వేసి మెత్తని పొడిలా అయ్యేవరకూ గ్రైండ్ చేయండి. మిక్సీలో ఉన్న పొడిని ఒక తేమ లేని గాలి చొరబడని గాజు సీసాలోకి తీసుకుని మూత పెట్టండి. కొన్ని నెలలపాటు నిల్వ ఉండగలిగే ఈ టమాటా పొడిని సాధారణ టమాటాల్లాగే అన్ని రకాల వంటకాల్లో ఉపయోగించుకోవచ్చు. టమాటా ధర అధికంగా ఉన్నప్పుడు ఈ

## వేసవిలో నోరూరించే సూపర్ ఫుడ్.. మ్యాంగో శాండ్‌విచ్..

శాండ్‌విచ్ అంటే చాలామందికి చెప్పలేనంత ఇష్టం. ఈజీగా చేసుకుని తినగలిగే టేస్టీ ఫుడ్ ఐటెమ్స్‌లో దీనిదే ముందు వరస. ఎప్పుడూ ఒకేలా కాకుండా ఈ వేసవిలో మ్యాంగోతో శాండ్‌విచ్ ట్రై చేయండి. ఈ తియ్యటి కమ్మటి రుచి అద్భుతంగా ఉంటుంది. వేడి వాతావరణంలో కూల్ కూల్ అనుభూతినిచ్చే మామిడి శాండ్‌విచ్ ఇంట్లోనే ఎలా తయారు చేయాలో తెలుసుకుని ఆస్వాదించండి. వేసవి కాలం రాగానే మనకు మామిడి పండ్లు పుష్కలంగా దొరుకుతాయి. మార్కెట్లో ఎక్కడ చూసినా జ్యూసీ, తియ్యటి మామిడి పండ్లు దర్శనమిస్తాయి. ఈ సీజన్లోనే లభించే మామిడి పండ్లను ఇష్టం కొద్దీ ఎక్కువగా తిన్నా సమస్యలే. అలా కాకుండా మ్యాంగోను వివిధ రూపాల్లో తీసుకుంటే కొత్త రుచితో పాటు కోరినంత తినే అవకాశం దొరుకుతుంది. మండే ఎండల్లో తియ్యటి మామిడి రుచులను ఎల్లవేళలా ఆస్వాదించాలని కోరుకుంటే మీరు మ్యాంగో శాండ్‌విచ్ తప్పక ట్రై చేయాలి. ఈ మామిడి శాండ్‌విచ్ డెజర్ట్ వేసవిలో మిమ్మల్ని చల్లగా చేసి తియ్యటి రుచులు పంచుతుంది. ఫ్రెండ్స్, బంధువులు, అతిథులు ఎవరికైనా దీన్ని వడ్డిస్తే మిమ్మల్ని తప్పకుండా మెచ్చుకుంటారు. మరి, మ్యాంగో శాండ్‌విచ్ సులభంగా ఇంట్లో ఎలా తయారు చేసుకోవచ్చో తెలుసుకుందామా..

**కావాలసిన పదార్థాలు:**

మామిడి ముక్కలు – 10, క్రీమ్/గ్రీక్ పెరుగు – 1 గిన్నె, పొడి చక్కెర – టేబుల్ స్పూన్, మామిడికాయ ప్యూరీ – 1 టేబుల్ స్పూన్, ఏలకుల పొడి – 1/2 స్పూన్

**మ్యాంగో శాండ్‌విచ్ తయారీ విధానం:**

మామిడి శాండ్‌విచ్ తయారు చేయడానికి ముందుగా ఒక గిన్నెలో క్రీమ్/గ్రీక్ పెరుగు, ఏలకుల పొడి, చక్కెర, మామిడి ప్యూరీ వేసి అన్నింటినీ బాగా కలపండి. తర్వాత ఈ మిశ్రమాన్ని చల్లబరచడానికి ఫ్రిజ్‌లో ఉంచండి. అనంతరం బ్రెడ్ ముక్కలను తీసుకొని వాటి గోధుమ రంగు అంచులను కత్తిరించండి. ఫ్రిజ్‌లో పెట్టిన మిశ్రమం చల్లబడిన తర్వాత దాన్ని బ్రెడ్ ముక్కలకు స్పూన్ తో సమానంగా పూయండి. ప్రతి బ్రెడ్ ముక్కపై 4–5 మామిడి ముక్కలను ఉంచండి. వాటిపై ఇతర బ్రెడ్ ముక్కలు ఉంచి శాండ్‌విచ్ లు చేయండి. చివరగా ఈ శాండ్‌విచ్‌లను ఒక గంట పాటు ఫ్రిజ్‌లో ఉంచి చల్లబర్చండి. ఒక గంట ఆగాక తియ్యటి నోరూరించే మ్యాంగో శాండ్‌విచ్‌లు తిని ఎంజాయ్ చేయండి.



## రొమ్ము క్యాన్సర్ బాధితులకి 'తాయ్ చి'

రొమ్ము క్యాన్సర్ మిగతావాటిల్లా కాదు. మహిళల్ని శారీరకంగానే కాదు మానసికంగానూ తీవ్ర కుంగుబాటుకి లోను చేసే మహమ్మారి అది. ముఖ్యంగా క్యాన్సర్ బాధిత రొమ్ముని తొలగించే మాస్టెక్టమీ వాళ్లని తీవ్ర అల్లకల్లోలానికి గురిచేస్తుంది. అందుకే... రొమ్ము క్యాన్సర్ బాధితుల్లో 30 శాతం మందికి తీవ్ర నిద్రలేమి సమస్య ఉంటుందట. ఇది వాళ్ళలో వాపు స్వభావాని న(ఇన్‌ఫ్లమేషన్) మరింత పెంచి క్యాన్సర్‌ని తిరగబెడు తుందనీ చెబుతున్నారు శాస్త్రవేత్తలు. ఈ నిద్రలేమి సమస్యకి ఇప్పటిదాకా మానసిక చికిత్స (కాంప్రెహెన్సివ్ బిహేవియర్ థెరపీ– సీబీటీ)ని అందిస్తూ వస్తున్నారు వైద్యులు. తాజాగా– దానికి 'తాయ్ చి' అనే చైనా వ్యాయామాన్ని కూడా జతచేస్తే అద్భుతాలే జరుగుతుంన్నాయంటున్నారు అమెరికా లాస్ ఏంజెలస్‌లోని క్యాలిఫోర్నియా యూనివర్సిటీ(యూసీఎల్ఏ) శాస్త్రవేత్తలు. తాయ్ చి... ఓ ధ్యానంలా చిన్నపాటి ఉచ్ఛ్వాసనిశ్వాసాలతో చేతుల్నీ కాళ్ళని లయబద్ధంగా కదిపే ఓ సులువైన వ్యాయామం. యోగాలో ఉన్నపాటి శ్రమ కూడా ఇందులో ఉండదు. అందుకే సుమారు 90 మంది క్యాన్సర్ బాధితులచేత 15 నెలలపాటు ఈ వ్యాయామం చేయించారు. ఆ తర్వాత వాళ్ళని పరిశీలిస్తే ఒక్క నిద్రలేమి సమస్యే కాదు శరీరంలో



ఇన్‌ఫ్లమేషన్ కూడా తగ్గినట్టు గమనించారట.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చొప్పదండి లో బైక్ ర్యాలీ



చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్)
జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణంలో బంద్ పాటిస్తూ ఎన్టీఆర్ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించి పట్టణ వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, ముద్దం తిరుపతిగౌడ్,ముద్దసాని రంగన్న, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం రమేష్ గౌడ్, మునిగాల సుధాకర్ గౌడ్, కడారి శంకర్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, నెరుమట్ల మల్లేశం, మావురపు రాములు, ఈర్ల స్వామి, పత్తిపాక నరేష్, చిలుక సంజీవ్, చుప్ప శ్రీనివాస్, పెద్ది రాజేందర్, చిలుముల స్వప్న, గుంటి స్వరూప, గర్శకుర్తి సునీత, గడమల్ల గంగారం, దొంగరి రమేష్, గన్ను సంతోష్ రెడ్డి, నల్లాల అఖిల్, కూకట్ల రాజేష్, కొత్తూరు అజయ్, మరం శ్రీనివాస్, పాలూరి ప్రసాద్,పెద్ది శ్రీనివాస్, పిట్టల వెంకటేష్, జహంగీర్, రజాక్, చికట్ల గంగరాజు, అజయ్ బాబు, గంగరాజు, రాజేష్, నూనె చందు, రాజశేఖర్, శ్రీనివాస్, రాజేందర్, మచ్చ రమేష్, సంతోష్, కాంగ్రెస్ మండల నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్రంలో రైతులు సాగు చేసుకున్న భూములకు భూమి హక్కులు కల్పించేందుకే...

- **రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం అమల్లోకి తెచ్చింది ...**
- **జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 26 /వైరా (అక్షరంన్యూస్)
తెలంగాణ రాష్ట్రంలో రైతులు సాగు చేసుకున్న భూములకు భూమి హక్కులు కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం అమల్లోకి తెచ్చిందని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అన్నారు ఖమ్మం జిల్లా కొనిజర్ల మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ముజామ్మి ల్ ఖాన్ ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్ ఆర్డిఓ నరసింహారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులు సాగు చేసుకుంటున్న భూములకు హక్కులు కల్పించేందుకు భూభారతి చట్టం అమలు లోకి తెచ్చిందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ రైతు బీమా వరి ధాన్యం పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ పథకాలు అమలు చేసిందని అన్నారు గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలు అమలు చేసిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు రైతుల సాగు చేస్తున్న భూములపై సమస్యలు ఉంటే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలు పరిష్కారం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నరసింహారావు తాసిల్దార్ రాము కాంగ్రెస్ పార్టీ మండల వడ్డే నారాయణ సూరంపల్లి రామారావు కోసూరు శ్రీను రైతు సంఘం నాయకులు బొంతు రాంబాబు దొండపాటి రమేష్ మండల అధికారులు రైతులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ లో ఉగ్రదాడికి నిరసన గా చేపట్టిన చొప్పదండి బంద్ విజయవంతం



చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్)
కాశ్మీర్ లోని పహాల్గాం ప్రాంతంలో హిందువులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన చొప్పదండి బంద్ విజయవంతం అయ్యింది. అనంతరం చొప్పదండి పట్టణ పుర వీధుల గుండా జై శ్రీరామ్ అంటూ నినదిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బంద్ కు పట్టణ ప్రజలు, వాణిజ్య వ్యాపార సంస్థలు, అన్ని రాజకీయ పార్టీలు యువజన సంఘాల సంఘీభావంతో స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాస సుదర్శన్ మాట్లాడుతూ హిందువులపై ఇలాంటి దాడులు మళ్ళీ జరగకుండా ఉండాలంటే దేశ విచ్ఛిన్నకర శక్తుల నుండి కాపాడుకునేందుకు అందరం సంఘటితమై దేశం నుండి తరిమి కొట్టేందుకు అందరం కంకణ బద్ధులై ఉండాలని, ఉగ్రమూకల దాడులు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠినమైన నిర్ణయాలు తీసుకొని ఉగ్రవాదాన్ని అణిచివేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ నాయకులు, చొప్పదండి వ్యాపార వాణిజ్య సంస్థల నిర్వాహకులు, పట్టణ ప్రజలు, యువజన సంఘాల సభ్యులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు హిందూ బంధువులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ స్థలాన్ని శాశ్వతముగా వ్యవసాయ మార్కెట్‌కి తిరిగి అప్పగించాలి





చొప్పదండి కరీంనగర్ ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్ )చొప్పదండి వ్యవసాయ మార్కెట్ లోని మున్సిపల్ ఇంటిగ్రెటెడ్ మార్కెట్ స్థలాన్ని శాశ్వతంగా వ్యవసాయ మార్కెట్ కి తిరిగి అప్పగించాలని చొప్పదండి రైతు మిత్ర ఐక్య సంఘం అధ్యక్షులు గుర్రం రవీందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన శనివారం రోజున ఒక సమావేశంలో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం చొప్పదండి వ్యవసాయ మార్కెట్ లోని కొంత స్థలాన్ని మున్సిపల్ ఇంటిగ్రెటెడ్ మార్కెట్ కొరకు స్థలాన్ని కేటాయించారు. దాదాపు కోటి రూపాయలుకు పైగా నిధులతో నిర్మించిన ఈయొక్క ఇంటిగ్రెటెడ్ మార్కెట్ నిరూపయోగంగా ఉంటుంది. మూడు సంవత్సరాల క్రితం అప్పటి తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీలో మునిసిపల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్లను మంజూరు చేసింది. అందులో భాగంగా చొప్పదండికి కూడా ఈ యొక్క మున్సిపల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ మంజూరు అయింది. అయితే ఇక్కడి నాయకులు ఊరికి కొంచెం దూరంగా పట్టణానికి కొంచెం దూరంగా ఉన్నా వ్యవసాయం మార్కెట్ యార్డులోని స్థలాన్ని కేటాయించి మున్సిపల్ వ్యవసిపల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డుని నిర్మించారు పట్టణానికి కొంచెం దూరంగా ఉండటం వలన ఈ యొక్క మార్కెట్ యార్డ్ అప్పటినుండి నిరుపపయోగంగానే ఉంటుంది ఈ విధంగా ఉపయోగంలో లేని మున్సిపల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ ని చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కి తిరిగి అప్పగించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే పేరున్న చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కి పెద్ద ఎత్తున వరి దాన్యం, పత్తి, మొక్క జొన్న పంటను వ్యవసాయ మార్కెట్ కి తీసుకుని వస్తుంటారు.అయితే వ్యవసాయ మార్కెట్ లోని కొంత స్థలాన్ని మున్సిపల్ ఇంటిగ్రెటెడ్ మార్కెట్ యార్డ్ కి కేటాయించి మున్సిపల్ ఇంటిగ్రెటెడ్ మార్కెట్ యార్డ్ ని నిర్మించటం తో వ్యవసాయ మార్కెట్ యార్డ్ కి రైతులు తీసుకువచ్చిన వరి దాన్యం, పత్తి, మొక్క జొన్న పంటలను పొసేందుకు, అదేవిదంగా టార్పాలిన్లు కప్పి ఉంచేందుకు స్థలం సరిపోక రైతులు ఇబ్బందికి గురి అవుతున్నారు. అయితే గత కొన్ని రోజుల క్రితం రైతులు ఇదే విషయంను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి ఈయొక్క విషయం విన్నవించగా రైతుల కొరకు తాత్కాలికముగా మున్సిపల్ ఇంటిగ్రెటెడ్ మార్కెట్ యార్డ్ ని రైతులు ఉపయించుకుకునేందుకు అనుమతి ఇప్పించారు. ఈవిధంగా తాత్కాలికంగా ఇంటిగ్రెటెడ్ మార్కెట్ యార్డ్ స్థలాన్ని వ్యవసాయ మార్కెట్ కొరకు ఉపయోంచుకునేందుకు అవకాశం కలిపించటం మంచి శుభ పరిణామం అని రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని రవీందర్ రెడ్డి తెలిపారు.అయితే ఈయొక్క నిరూపయోగంగా వున్న మున్సిపల్ ఇంటిగ్రెటెడ్ మార్కెట్ యార్డ్ ని శాశ్వతంగా తిరిగి చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కి అప్పగించాలని రైతులు కోరుతున్నారు.ఈయొక్క సమావేశంలో గుర్రం రాజశేఖర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి తినే బియ్యమే మీరూ తింటున్నారు..

**అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీకి తెలుసు..**

**జై బాపు.... జై భీమ్....జై సంవిధాన్ కార్యక్రమంలో వక్తలు**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 10, (అక్షరంన్యూస్)
ఏదులాపురం మున్సిపాలిటీ : ఇందిరమ్మ ప్రభుత్వం అందరినీ సమానంగా చూస్తుందని.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ బియ్యం ఐతే తింటున్నారో అదే సన్న బియ్యం అన్ని వర్గాల ప్రజలు తినాలనే సంకల్పంతో రేషన్ షాప్ ల ద్వారా ఉచితంగా సన్న బియ్యం పథకం కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వచ్చిందని జై బాపు .... జై భీమ్... జై సంవిధాన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ పి. అనిల్ కుమార్, పాలేరు, ఖమ్మం నియోజక వర్గాల కో ఆర్డినేటర్ మల్ రెడ్డి రామ్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి పెద్దతండా లో శనివారం రాత్రి జై బాపు... జై భీమ్... జై సంవిధాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధి చేయడమే తెలుసని... చేసింది చెప్పుకోవడం తెలియదు అన్నారు. గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ , దేశంలో ప్రస్తుతం ఉన్న బీజేపీ ప్రభుత్వాలు చేసింది తక్కువ అయినా తమకు ఉన్న సామాజిక మాధ్యమాల్లో అది చేశాం, ఇది చేశాం అని గొప్పగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఆ రెండు ప్రభుత్వాలు ఒకటేనని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో ఆరు గ్యారంటీల హామీ అమలు విడతల వారీగా అమలవుతుందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి వాటిని బుట్ట దాఖలు చేసిందని పేర్కొన్నారు. దేశ ప్రజలకు న్యాయం చేయాలని సంకల్పంతోనే జై బాపు... జై భీమ్.... జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశాన్ని గ్రామ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యక్రమానికి హాజరైన వారికి సూచించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఇటీవల జరిగిన కాశ్మీర్ పహల్గామ్ ఘటనను నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, చైర్మన్లు, వైస్ చెర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ సంస్థాగత నిర్మాణానికి పాటుపడాలి..





- **రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా రెపరెపలాడాలి.**
- **ప్రజా సమస్యలను పరిశీలించి పరిష్కార మార్గాలు చూపించాలి..**
- **ప్రభుత్వ పథకాల అమలులో కేంద్ర విధానాన్ని ప్రతిభింబించాలి**
- **బిజెపి శ్రేణులకు పాపారావు, నెల్లూరి పిలుపు**
- **సంఘటన సంరచనా కార్యక్రమం ద్వారా పలు సూచనలు...**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 26( అక్షరంన్యూస్)
భారతీయ జనతా పార్టీని సంస్థాగతంగా నిర్మించడానికి పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని, ముఖ్యంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా రెపరెపలాడేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ ఖమ్మం జిల్లా ప్రభారీ పాపారావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావులు పిలుపునిచ్చారు. సంఘటన సంరచన కార్యశాల ద్వారా పార్టీ సంస్థాగత నిర్మాణం అనే అంశంపై జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మం నగరంలోని హోటల్ మినార్వ గ్రాండ్‌లో శనివారం స్టడీ సర్కిల్ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రభారీ పాపారావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావులు పార్టీ బలోపేతానికి రూపొందించాల్సిన కార్యాచరణ, ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బూత్ లెవల్‌లో నిర్వహించాల్సిన బాధ్యతల గురించి పార్టీ శ్రేణులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కమిటీ నిర్మాణంలో భాగంగా అధ్యక్షుడితో పాటు మరో 45 మంది పదాధికారులతో కమిటీని ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, అందులో 4ఉపాధ్యక్షులు, 2 ప్రధాన కార్యదర్శులు, 4 కార్యదర్శులు, 1 కోశాధికారి ఉండాలని పేర్కొన్నారు. అందులో మహిళలు, ఇతర సామాజిక వర్గాలకు ప్రాధాన్యత కల్పించాలని పేర్కొన్నారు. అలాగే మండల ప్రభారీలు నిర్వహించాల్సిన విధులపై పలు సూచనలు చేశారు. ఈనెల 30వ తేదీలోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందని, అలాగే పార్టీ క్రియాశీలక సభ్యత్వాల నమోదుతో పాటు సాదారణ సభ్యత్వ నమోదుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇక పోలింగ్ బూత్ కమిటీలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసి బూత్ కమిటీ సంస్థాగత నిర్మాణానికి కృషి చేసి, తద్వారా రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఇతరత్రా ఏద్కైనా సలహాలు, సూచనలతో పాటు, ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే జిల్లా పార్టీ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని, తద్వారా సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నే ఉదయ్ ప్రతాప్, ఇవి రమేష్, వాగదాని పుల్లారావు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్, భూక్య శ్యాంసుందర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు గుత్తా వెంకటేశ్వర్లు, వేల్పుల సుధాకర్, జిల్లా అధికార ప్రతినిధి నల్లగట్టు ప్రవీణ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, అసెంబ్లీ కన్వీనర్లు, అల్లిక అంజయ్య, సంతోష్ రెడ్డి, బట్టు వీరంరాజు, ఏలూరు నాగేశ్వరరావుతో పాటు అన్ని మండల అధ్యక్షులు ప్రభారీలు ఇతరులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిప్లమా రెగ్యులర్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ ఎస్ ఎస్ అమలు..పోలీస్ కమిషనర్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 26 (అక్షరంన్యూస్)
స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ( ఎస్బిటిఇటి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిప్లొమా రెగ్యులర్ సి -21 స్కీమ్ %×ు, ఎ, ఎ××% సెమిస్టర్స్ మరియు సి - 24 స్కీమ్ %×××% సెమిస్టర్ %ఉ జు=-2020 ×, ××% ఇయర్ ఎండ్ పరీక్షలు, (ఏప్రిల్ -2025 ) సందర్భంగా ఆయా పరీక్ష కేంద్రాల వద్ద ఏప్రియల్ 28 ఉదయం 7:00 గంటల నుండి మే 3 సాయంత్రం 7:00 గంటల వరకు సెక్షన్ 163 %దీచీూ% యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్షలు జరిగే సమయంలో ఆయా పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# సెక్టార్ ఆఫీసర్లకు అప్పగించిన భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలి ..

- **తద్వారా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా వుండాలి...**
- **పోలీస్ కమిషనర్ సునీల్ దత్**
- **సెక్టార్ పోలీస్ అధికారులకు ఆదేశించారు.**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 26 (అక్షరంన్యూస్)
సెక్టార్ ఆఫీసర్లకు అప్పగించిన భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని తద్వారా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా వుండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సెక్టార్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. శనివారం పోలీస్ స్టేషన్ల పరిధిలో వున్న సెక్టార్ ఇంచార్జి పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సెక్టార్ పోలీసింగ్ ద్వారా నేరాలు అదుపుచేయవచ్చంతో పాటు... ఎప్పుడు,ఏక్షణమైనా మేమున్నామని ప్రజల్లో భరోసా కల్పించాలని అన్నారు. ముఖ్యంగా గ్రామాలలో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి కేసు విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధిపథకాలలో భాగంగా నిర్వహించే పలు కార్యక్రమాలలో ఎటువంటి ఆటంకాలు, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా అధికారులు సమన్వయ సహకారం అందించాలని అన్నారు. అదేవిధంగా ఆన్‌లైన్ మోసాలు, లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలని అన్నారు. ముఖ్యంగా చిన్న చిన్న భూమి వివాదాలు సైతం పెద్ద సమస్యగా తలెత్తే ఆవకాశం వుంటుంది కాబట్టి స్థానిక అంశాలపై పూర్తి అవగాహన వుండాలని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం స్థానికులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని అన్నారు.విజబుల్ పోలీసింగ్,పోలీస్ పెట్రోలింగ్ మరింత పకడ్బందీగా అమలు చేయడం ద్వారా నేరాలు నియంత్రణలో వుంటాయని అన్నారు. సున్నిత అంశాలపై తగు జాగ్రత్తలుతీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఏదైనా సమస్యలు వుంటే స్టేషన్ హౌస్ ఆఫీసర్ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. రాత్రివేళలో నిర్మానుష్య ప్రాంతాలలో గస్తీ పంచాలని, పలు ప్రాంతాలలో అసాంఘీక కార్యాకలాపాలపై క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టాలని ఆదేశించారు. రాత్రి సమయంలో ఎటిఎం సెంటర్లు, బ్యాంకులనుసందర్శించాలని, బస్టాండు, రైల్వే స్టేషన్ల పరిసరాలలో తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీసీఆర్బీ ఏసీపీ రవీందర్ రెడ్డి,సిఐ స్వామి పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో పాకిస్తాన్ ముష్కరుల దాడిని ఒక సామాజిక వర్గానికి, మతానికి ఆపాదించి..

**అమాయక ముస్లిం మైనారిటీలను టార్గెట్ చేయడం దాడులకు పాల్పడటం,...**

**హింసించడం తగదని సొసైటీ ఫర్ ఆల్ ముస్లిం మైనారిటీస్ అభివృద్ధి, న్యాయ్ కోరిన..వ్యవస్థాపక అధ్యక్షుడు అడ్వకేట్ సాదిక్ షేక్**



ఖమ్మం/ ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 26 (అక్షరంన్యూస్) పహల్గాం లో ముష్కరుల దాడిని కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ ఖండిస్తున్నా, కొందరు ఇస్లాంను, ముస్లిం లను టార్గెట్ చేయడం దారుణం, ఇలాంటి వైఖరి తీవ్రవాద, ఉగ్రవాద మతోన్మాద లక్షణాల తో సమానం. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో కొన్ని బీజేపీ పాలిత ప్రాంతాల్లో పేర్లు మతం అడిగి ముస్లిం మైనార్టీలు ఐతే హింసించడం, ఊరు ఖాళీ చేసి వెళ్ళిపోమనడం చాలా ఘోరం అని వారి పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా గారు, దేశ ప్రధాన మంత్రి మోడీ గారు పరిస్థితులు చేయి దాటక ముందే కఠిన చర్యలు తీసుకోవాలని, సబ్ కా సాత్ సబ్ కా వికాస్ మరియు విశ్వాస్ అనే నినాదాన్ని చేతల్లో అమలు చేసి చూపాలని అడ్వకేట్ సాదిక్ షేక్ కోరారు. జైపూర్ నుండి ముంబై వెళు తున్న ట్రైన్ లో జూలై 31 2023 ఉదయం తెల్లవారుఝామున 5 గంటలకు %ాళీ% సబ్ ఇన్స్పెక్టర్ తీకారాం మీనా మతం అడుగుతూ, ముస్లిం లు అని గడ్డం టోపీ ఉన్న నలుగురు అమాయకులను నిర్దక్షణ్యం గా తుపాకీ తో కాల్చి చంపిన ఘటన ను గుర్తు చేశారు.
జమ్మూ కాశ్మీర్ అనంత్ నాగ్ జిల్లా పహల్గాం లోని బైసరన్ వ్యాలీ లో ఏప్రిల్ 22 న తీవ్రవాదుల కాల్పుల్లో 26 మంది అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది, 20 మంది తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న విషయం మనందరికీ తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రా , తెలంగాణ లోనే కాక యావత్ భారతదేశం లో శాంతియుత నిరసనలు తెలపడం, టెర్రరిజం ముర్దాబాద్, పాకిస్తాన్ ముర్దాబాద్, హిందూస్తాన్ జిందాబాద్ అనే నినాదాలు ఇవ్వటం జరిగింది. దోషులను కఠినంగా శిక్షించాలని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తూ బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని ప్రతి ఒక్కరు కుల మత రాజకీయాలకు అతీతంగా డిమాండ్ చేస్తూ నిరసనలు చేయడం జరిగింది అని సాదిక్ షేక్ పేర్కొన్నారు. పహల్గాం లో టూరిస్ట్ గైడ్ లు , గుర్రాలు నడిపించే వారు లోకల్ కాశ్మీరీ ముస్లిం లు ముష్కరులు చేస్తున్న దాడి నుండి ఎందరో పర్యాటకులను కాపాడి సహకరించిన విషయం మరిచిపోవద్దని వారు కూడా ముస్లిం లేనని గుర్తు చేశారు.
ఘటన జరిగి నాలుగు రోజులు గడుస్తున్న దాడి లో పాల్గొన్న ఉగ్రవాదులను పట్టుకోవడం లో కానీ తీవ్రవాద సంస్థను నేటి వరకు కేంద్ర హోం శాఖ గుర్తించకపోవడం బాధాకరం అన్నారు .పహల్గాం ఘటన నేపథ్యం లో పాకిస్తాన్ తో ఎటువంటి సంబంధాలు కొనసాగించరాదని భారత విదేశాంగ శాఖ తీసుకున్న నిర్ణయాలను స్వాగిస్తూ ఇవి కేవలం రాజకీయ, మీడియా వ్యాఖ్యలుగా కాకుండా పూర్తి స్థాయి లో తీవ్రవాదం ను, తీవ్రవాదులను భారతదేశం వైపు కన్నెత్తి చూసే సాహసం కూడా చేయకుండా గట్టి చర్యలు తీసుకోవాలని సాదిక్ షేక్ డిమాండ్ చేశారు. బీజేపీ అధికారం లోకి వచ్చిన తరువాత ఆర్టికల్ 370 తొలగించడం ద్వారా ఎన్నో అద్భుతాలు జరుగుతాయి అని వాగ్దానాలు చేసిన మోడీ బీజేపీ ప్రభుత్వం కనీసం సరైన నిఘా ఏర్పాటు చేసిన పహల్గాం లో అమాయకుల ప్రాణాలు పోయేవి కాదని, ఈ ఘటన వెనుక కేంద్ర నిఘా వ్యవస్థల వైఫల్యం ఉందని న్యాయవాది సాదిక్ షేక్ పేర్కొన్నారు. బీజేపీ అధికారం లో వచ్చిన తరువాత ఎన్నో ఘటనలు జరిగాయని అందులో ఉరి మరియు పఠాన్ కోట్ ఘటనలను గుర్తు చేశారు.
తీవ్రవాదానికి మరియు ఉగ్రవాదానికి ప్రత్యేక కులం మతం అంటూ ఉండవని ముఖ్యంగా పాకిస్తాన్ తీవ్రవాదులు ఎప్పుడూ భారతదేశం లో ఉన్న హిందూ ముస్లింల ఐక్యతను దెబ్బతీయాలని కుట్రలు పన్నుతూ ఉంటారు అందులో భాగంగానే పహల్గాం లో చేసిన దాడి విషయం లో మతం అడిగి కాల్చడం జరిగింది అనేది ప్రతి ఒక్కరు గ్రహించాలని సాదిక్ షేక్ కోరారు. బీజేపీ పాలిస్తున్న కొన్ని ప్రాంతాల్లో నిరుపేద అమాయక ముస్లిం మైనారిటీలను పేర్లు అడుగుతూ, వారు ముస్లిం లు అయితే ఊరు ఖాళీ చేసి వెళ్ళిపోవాలని బెదిరించడం దాడులు చేయడం పై కూడా కేంద్ర హోం శాఖ ప్రత్యేక నిఘా పెట్టాలని, మోడీ గారు అమిత్ షా గారు ఇటువంటి మతోన్మాద ప్రవృత్తి కలిగిన వారిని కఠినంగా శిక్షించాలని సాదిక్ షేక్ కోరారు.
సామాజిక మాధ్యమాల్లో యువతి యువకులు చాలా బాధ్యత గా మసులుకోవాలనీ, ఇది అంతర్జాతీయ విషయం, మన దేశ భద్రతకు సంబంధించిన అంశం కాబట్టి ఎవ్వరు కూడా తొందరపడి ఎటువంటి వీడియోలు, ఫోటోలు, వ్యాఖ్యలు వైరల్ చేయరాదని కోరారు. ఒకటికి పది సార్లు సరిచూసుకుని ఫేక్ కాకుండా, హింసను ప్రేరేపించే లా కాకుండా చూసుకోవాలని సమాజం లో బాధ్యతకలిగిన పౌరులు గా నడవాలని, లౌకికవాదం భిన్నత్వం ఏకత్వం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా కొందరు బీజేపీ నాయకులు కాషాయ సంఘాల వారు ఒక సామాజిక వర్గానికి చెందిన వారిని టార్గెట్ చేస్తూ రాజకీయాలు చేయడం , హింసను ప్రేరేపించడం కూడా ఉన్మాద మతోన్మాద చర్యే అని దీని ద్వారా పాకిస్తానీ ఉగ్రవాదుల కుట్ర ఫలించినట్టే అవుతుంది అనేది గ్రహించాలని, ఇటువంటి క్రూరమైన అమానవీయ వైఖరిని ఎవరు అవలంబించరాదని ముఖ్యంగా యువత దూరంగా ఉండాలని చేతులు జోడించి అడ్వకేట్ సాదిక్ షేక్ వేడుకున్నారు.

**సొసైటీ ఫర్ ఆల్ ముస్లిం మైనారిటీస్ అభివృద్ధి మరియు న్యాయ్ ( SAMMAN NGO ) వాట్సప్ 9603278786**

## 27న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలి..

**బిఆర్ఎస్ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 27 (అక్షరంన్యూస్)
ఈనెల 27వ తేదీన వరంగల్లోని ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శు క్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ బహిరంగ సభను నిర్వహిస్తున్నారని తెలిపారు. సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం నుండి భారీగా పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు. తల్లాడ మండలంలోని అన్ని గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు 27న ఉదయం బహిరంగ సభకి రావాలని కోరారు. పార్టీ రజతోత్సవ మహాసభ కనివిని ఎరుగని రీతిలో ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ప్రస్తుతం ప్రజలంతా బి.ఆర్ఎస్ వైపే ఉన్నారని తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

## చర్కాపై నూలు వడుకుతున్న రాష్ట్ర రెవెన్యూ, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 26 (అక్షరంన్యూస్)
హైదరాబాద్‌లో జరుగుతున్న భారత్ సమ్మిట్‌లో భాగంగా ఏర్పాటైన ఎగ్జిబిషన్‌లో శనివారం చర్కాపై నూలు వడుకుతున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## చొప్పదండిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 26 (అక్షరం న్యూస్)
శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్ అన్నారు. చొప్పదండి మండల కేంద్రంలో శనివారం పోలీసుల ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, తెలంగాణ చౌరస్తా మీదుగా పుర వీధుల గుండా పోలీస్ స్టేషన్ వరకు 100 మంది ప్రత్యేక పోలీస్ లు ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్నారు. ప్రజల భద్రతకు పోలీసులు నిత్యం అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. శాంతి భద్రతకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చొప్పదండి ఎస్సై మామిడాల సురేందర్,రామడుగు ,గంగాధర పోలీస్ స్టేషన్ ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గంటల వెంకట నరసమ్మకు ఘన నివాళు లర్పించిన.. కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 26 (అక్షరంన్యూస్)
తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంటల వెంకటాచారి మాతృమూర్తి గంటల వెంకట నరసమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ వారి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కటికి కిరణ్ కుమార్, బాబు రెడ్డి , కాపా మహేష్,వారాల అజయ్, భూక్య అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ములుకూరి రమణమ్మకు నివాళులర్పించిన టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 26 /వైరా (అక్షరంన్యూస్ )

సూర్యాపేట జిల్లా మోతే మండలం బుర్కచర్ల గ్రామంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మునుకూరి మధుసూదన్ రెడ్డి మాతృమూర్తి రమణమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి గ్రామంలో రమణమ్మ భౌతిక కాయాన్ని టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు సందర్శించి నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులకు కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, కట్ల నాగరాజు, ధరావత్ రవికుమార్, జుంజునూరి నాగరాజు తదితరులు ఉన్నారు.

# దొడ్డ నరసింహారావు కి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 26 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం (వెంకన్నపేట) గూడూరు గ్రామస్తులు దొడ్డ నరసింహారావు శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. వారి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , భూక్య అంజయ్య, కటికి కిరణ్ కుమార్, వారాల అజయ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు భూక్యా రమేష్ ని పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు .



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 26 /వైరా (అక్షరంన్యూస్)

ఏన్కూర్ మండలం భద్రుతండా గ్రామ పంచాయతీలోని, మునియతండా చెందిన ఏన్కూర్ మండల మాజీ యువజన బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు భూక్యా రమేష్ అనారోగ్యంతో విశ్రాంత్రి తీసుకుంటున్న విషయం తెలుసుకుని, ఈ రోజు ఇంటికి వెళ్లి పరామర్శించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పొన్నం హరికృష్ణ,

చాంద్ పాషా, భూక్యా ధర్మ, బాజీ మరియు తదితరులు నాయకులు ఉన్నారు.

# భీష్మాచారికి ఐ కానిక్ అవార్డు




ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 26(అక్షరం న్యూస్) తాను చేస్తున్న సేవలకు అనేక రంగాలలో ఎన్నో కార్యక్రమాలు చేస్తూ లోక కళ్యాణం కోసం అవయవ నేత్రదానాలు ప్రోత్సహిస్తూ అదేవిధంగా ఇంకా వివిధ సామాజిక సేవలు చేస్తున్న ఓదెల గ్రామానికి చెందిన సదా ఆశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మచారికి ఐకానిక్ అవార్డుకు ఎంపికయ్యారని సంస్థ సీఈవో వ్యవస్థాపకులు దుర్గ ప్రసాద్ తెలిపారు. ఈ. అవార్డులను 27 న సీజన్ 2 ఏప్రిల్ కొత్తపేట సురభి లైట్స్ హైదరాబాదులో స్టార్ ఐకాన్ అవార్డు అందిస్తారని తెలిపారు అవార్డుకు ఎన్నికైనందుకు సదాశివ ఫౌండేషన్ సభ్యులు జాతీయ అధ్యక్షులు లింగమూర్తి వాసు నాసారా కృష్ణారెడ్డి ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మరియు ఓదెల సదాశివ ఫౌండేషన్ టీం శుభాకాంక్షలు తెలియజేశారు

# పహల్గామ్ దాడిపై నిష్పాక్షిక విచారణ జరగాలి

- తటస్థ విచారణకు తాము సహకరిస్తాం
- పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ ప్రకటన

ఇస్లామాబాద్,ఏప్రిల్26 జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే న్యూదిల్లీ తీసుకున్న పలు నిర్ణయాలపై పొరుగుదేశంలోని పలువురు మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. ఈ పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మౌనం వీడారు. పహల్గాం దాడి పై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని ప్రకటించారు. అలాగే ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొంటామంటూ వ్యాఖ్యానించారు. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పాకిస్తాన్ మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న షెహబాజ్ షరీఫ్.. ఉద్రిక్తతల గురించి స్పందించారు. పహల్గాంలో ఇటీవల జరిగిన విషాదకర ఘటనతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఆ ఘటనపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తులో పాల్గొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. శాంతికే మా ప్రాధాన్యం అని షరీఫ్ తెలిపారు. ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ శాంతి వచనాలు వల్లె వేశారు. ఈసందర్భంగా ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తామంటూ ఇటీవల భారత

ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై షరీఫ్ పరోక్షంగా స్పందించారు. మా దేశ భద్రత, సార్వభౌమత్వంపై ఎన్నటికీ రాజీపడబోం. ఎలాంటి ముప్పును ఎదుర్కోడానికైనా సంసిద్ధంగా ఉన్నాం అని తెలిపారు.

# ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి..

- మతోన్మాద ఉగ్రవాద దాడిని ఖండించండి..
- ఖమ్మం జిల్లా కేంద్రంగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి..
- విద్యార్థుల బోధన ఫీజులను తక్షణమే విడుదల చేయాలి..
- విద్యారంగానికి బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలి..
- యంగ్ ఇండియా గురుకుల పాఠశాల వీధి విధానాల్ని ప్రకటించాలి..
- ఎవరు మెప్పుకోసం యుజిసి ముసాయిదా ప్రతిపాదనలు..
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 26/ వైరా (అక్షరంన్యూస్)

ఖమ్మం : ఖమ్మం జిల్లా కేంద్రంగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని బడ్జెట్లో విద్యారంగానికి 30%శాతం నిధులు కేటాయించాలని ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేసీ పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ ని తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

స్థానిక ఖమ్మం గిరి ప్రసాద్ భవన్ లో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో వారు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఖమ్మం కేంద్రంలో యూనివర్సిటీ ఎర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని తక్షణమే యూనివర్సిటీ ఏర్పాటు కు జిల్లా మంత్రులు చొరవ తీసుకొని హామీ ని నెరవేర్చలని వారు డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో యూనివర్సిటీలు ఉన్నాయని ఖమ్మం జిల్లా మాత్రమే ఏర్పాటు చేయలేదని అన్నారు.

2008లోనే నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ఖమ్మంలో ప్రకటించి,విస్మరించిన విషయం గుర్తు చేశారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని కోరారు 2025,26 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు దోపిడీతో విద్యా వ్యాపారం చేస్తున్నాయని వారు పేర్కొన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు ఫీజులు దందా కు పాల్పడుతున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ నాన్ ప్రొఫెషనల్ 2000 కోట్లు ప్రొఫెషనల్ 4000 కోట్లు గాను పెండింగ్ ఉపకార వేతనాలు ఉన్నాయని,2021 -22 ప్రభుత్వం విడుదల చేసిన బకాయలు 30% 2022 -23 గాను 20%,2023 -24 మొత్తం. బకాయిలు ఉండడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు నిర్వదిక బంద్ నిర్వహించారన్నారు.ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని ఆయన విమర్శించారు.ఇప్పటికే గత మూడు ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.విద్యా సంవత్సరం నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని, అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించి విద్యారంగాన్ని మరియు ప్రభుత్వ విద్యారంగాన్ని మరింత బలహీనపరచడం బాధాకరమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మొదటి బడ్జెట్లో విద్య రంగానికి అధిక నిధులు కేటాయించారన్నారు విద్యారంగానికి 30% నిధులు కేటాయించి విద్య రంగానికి పెద్దపీఠ వేయాలన్నారు.ఎవరి మెప్పుకోసం కేంద్ర ప్రభుత్వం

యుజిసి ముసాయిదా నిబంధనలు ప్రతిపాదనను తీసుకొస్తుందని ఇది రాజ్యాంగ మూల సూత్రాలను బలహీన పరచడమే కాకుండా భారత రాజ్యాంగం పై దాడి చేసే విధంగా యుజిసి ముసాయిదా నిబంధనలు ఉన్నాయని వారు తెలిపారు.

ఫెడరల్ హక్కులను కాలరాసే ప్రభుత్వ యూనివర్సిటీలను మూసివేసే కుట్రలకు యూజీసీ తెరలేపిందన్నారు.వైస్ ఛాన్సర్ ను గవర్నర్లకు కట్టబెట్టే ఆలోచన చేస్తుందని వారు విమర్శించారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. సమీకృత గురుకులాలు ఏర్పాటు తో ప్రభుత్వ పాఠశాలలో మూసివేతకు పన్నాగం పన్నుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సమకృత గురుకులాలను ఆహ్వానిస్తున్నామని కానీ అదే సమయంలో ప్రస్తుతం ప్రభుత్వం నడుపుతున్న మిగతా గురుకులాల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించకుండా సమకృత గురుకులాలు ఎలా నిర్వహిస్తారు అన్నారు ప్రతి గ్రామంలో ప్రతి తండాలో ఒక ప్రభుత్వ పాఠశాలలో కచ్చితంగా ఉండాలనే ఒకవైపు ప్రభుత్వం చెబుతూనే మరోవైపు సమకృత గురుకులాలో వ్యవస్థను తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.

పహల్గాం టెర్రరిస్ట్ దాడిని ఖండిస్తూ

అత్యంత విషాదకరం ఈ ఘటన చోటు చేసుకోవడం బాధాకరమన్నారు

ఉగ్రవాదాన్ని అంతం చేయాలని అన్నారు

ఉగ్ర మూకలను కఠినంగా శిక్షించి

దేశ సమగ్రతను సమైక్యతను పరిరక్షించడానికి కేంద్ర ప్రభుత్వం అదే విధంగా కాశ్మీర్ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు

ముఖ్యంగా మన దేశంలో మత ఉన్మాదం పెట్రేగిపోతుందన్నారుమతం పేరుతో జరిగే ఏ ఉన్మాదానైనా సరే వ్యతిరేకించాల్సిందేనన్నారు. అది ఇస్లామిక్ ఉగ్రవాదమైన, హిందూ మతోన్మాదమైన, క్రిస్టియన్ మారనకాండ అయినా వామపక్ష భావజాలం కలిగిన ఏఐఎస్ఎఫ్ గా తాము కచ్చితంగా వ్యతిరేకిస్తామన్నారు. ఏఐఎస్ఎఫ్ ఏ మతానికి వ్యతిరేకం కాదని, మతం పేరుతో జరిగే ఉన్మాదానికి, మూఢత్వానికి వ్యతిరేకం అన్నారు.మతం పేరుతో భారతదేశం లోని అమాయకులను చంపుతుంటే వ్యతిరేకించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజకీయాలకు మతాన్ని పులమటం, ఎన్నికల సమయంలో కొన్ని మతాలను ఉద్దేశించి ఉద్దేశ ప్రసంగాలు చేయటం కారణంగా మత ఉన్మాదం రేకెత్తిందని వారు అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి మతోన్మాదులపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. మతోన్మాదుల దాడిలో మరణించిన అమరవీరులకు అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర సమితి తరపున ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల రామకృష్ణ రాష్ట్ర సమితి సభ్యులు ఎండి. అన్వర్ మాగం లోకేష్ జిల్లా సహాయ కార్యదర్శులు నాగుల మేర మధు శివ నాయక్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు మనోజు గోపి ప్రతాప్ రాకేష్ గణేషు ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు..

# భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పిస్తాం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు
- మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక
- రంగంపల్లి లోని ఆర్ ఆర్ గార్డెన్స్ వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -26 అక్షరం న్యూస్

భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. శనివారం పెద్దపల్లి మండలంలోని రంగంపల్లి ఆర్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి లిస్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, అదనపు కలెక్టర్ డి.వేణులి లతో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రవేశపెట్టిందని అన్నారు.

భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. తెల్ల కాగితాల పై కొనుగోలు చేసిన సాధా బైనామా భూముల పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారం పై ధరణిలో అవకాశం లేనందున హై కోర్టు స్టే విధించిందని, పెండింగ్ సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆర్డిఓ లకు బాధ్యతలు అందించిందని అన్నారు.చిన్న సన్న కారు రైతులు 2014 కంటే ముందు కొనుగోలు చేసిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు మాత్రమే సాధా బైనామా పట్టా లభిస్తుందని అన్నారు. గడిచిన 12 ఏళ్ళలో సాధా బైనామా భూముల అనుభవంలో ఉన్న వారికి మాత్రమే దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు.భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పిల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు.

వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు.

పెద్దపెల్లి నియోజకవర్గం లో రైతులు పండించిన సన్న ధాన్యం నేడు మంచిర్యాల ,ఆసిఫాబాద్ ,సిరిసిల్ల జిల్లాలకు కూడా తరలిస్తున్నామని అన్నారు. యాసంగి సీజన్ లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు.

ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ ప్రజలకు ఇచ్చిన ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ కింద ఏకకాలంలో 20 వేల కోట్ల పైగా నిధులను విడుదల చేశామని అన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారమే 600 పిట్లకు లోబడి నిర్మించుకున్న వారిని 4 విడతలు గా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని,600 పిట్లకు ఎక్కువగా నిర్మాణం చేపట్టినాచో ప్రభుత్వం ఇలాంటి నిధులు విడుదల చేయదని అన్నారు.లి

ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల, సన్న బియ్యం పంపిణీ, గురుకుల పాఠశాలల్లో డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అందిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లను విడతల వారీగా ప్రతి గ్రామంలో ఇండ్లు నిర్మించుకునేలా మంజూరు పత్రాలు అందిస్తామని అన్నారు. మొదటి విడత లోనే ప్రభుత్వం 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని, దశలవారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల అందిస్తామని అన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పేదలకు కార్పొరేట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని అన్నారు. అర్హత గల వారందరికీ గతం కంటే అధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ రాజకీయాలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లు బేసిమెంట్ పూర్తి చేసుకున్న నిమ్మన పల్లి గ్రామానికి చెందిన లబ్ది దారుడు తూముల శ్రీనివాస్ కు ప్రభుత్వం విడుదల చేసిన 1 లక్ష రూపాయల చెక్కును లబ్ధి దారునీకి అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్,తహసిల్దార్ రాజయ్య , రైతులు, ప్రజాప్రతినిధులు ,వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే రాజాసాబ్ టీజర్ విడుదల

**సన్నాహాల్లో మూవీ బృందం**




ప్రభాస్ నటిస్తున్న తాజా సినిమా రాజాసాబ్. షూటింగ్ స్టార్ట్ చేసి చాలాకాలం అవుతున్నా ఈ సినిమా ఇంకా అలానే సాగుతూ.. ఉంది. అదిరిపోయే పాటలు, ఫైట్స్, కామెడీ, డ్యాన్స్‌తో పాటు ముగ్గురు హీరోయిన్లతో రొమాన్స్ చేస్తున్నాడు డార్లింగ్. పైగా ఫస్ట్ హార్రర్ రొమాంటిక్ కామెడీ మూవీ రాజాసాబ్. ఇన్ని విశేషాలు ఉన్న ఈ సినిమా ఎందుకనో స్టార్ట్ అయిన దగ్గరునుండి రిలీజ్ వాయిదా పడుతూ వస్తోంది. ఇప్పటికే రివీల్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. వాస్తవానికి ఈ సినిమాను ఏప్రిల్ 10న రిలీజ్ చేస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటికి ఈ సినిమా షూటింగ్ పెండింగ్ దశలోనే ఉంది. కానీ దర్శకుడు మారుతి మాత్రం సమ్మర్‌లో అదిరిపోయే ట్రీట్ ఇవ్వడానికి రెడీ అవుతున్నాడు. రీసెంట్‌గా మే నెల మిడ్‌లో అప్డేట్స్ ఇస్తామని హింట్ ఇచ్చాడు మారుతి. హై అలర్ట్ మే నెలలో హీట్ వేవ్స్ మరింత పెరగనున్నాయి అని ఒక టీ-÷-వట్ చేశారు. దీంతో ఎలాంటి అప్డేట్ ఇవ్వబోతున్నాడా? అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు రెబల్ ఫ్యాన్స్. అయితే రాజాసాబ్ టీ-జర్ రిలీజ్‌కు మారుతీ ఎ÷-లాన్ చేస్తున్నట్టు-గా సమాచారం. ప్రస్తుతం సాలిడ్ టీజర్ కట్ చేసే పనిలో ఉన్నట్టుగా తెలుస్తోంది. ఈ టీజర్‌కు సంబంధించిన గ్రాఫిక్స్ పనులు కూడా పూర్తయ్యాయని తెలుస్తోంది. ప్రస్తుతం విదేశాలలో ఉన్న ప్రభాస్ తిరిగి రాగానే తనతో డబ్బింగ్ పూర్తి చేసి టీజర్ విడుదల తేదీని రివీల్ చేస్తారని సమాచారం. అందాల భామలు నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది.

## శర్వానంద్‌తో మరోమారు అనుపమ జోడీ

**సంపత్ నంది సినిమా కోసం కథ సిద్ధం**



టాలీవుడ్ నటుడు శర్వానంద్ తన కెరీర్‌లో తొలి పాన్ ఇండియా చిత్రం చేయబోతున్న విషయం తెలిసిందే. సంపత్ నంది ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. 1960ల చివర్లో ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో జరిగిన కథ ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. మరపురాని అనుభూతిని కలిగించే పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రాబోతుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఇప్పటికే మూవీ కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు శర్వానంద్. మే మొదటివారం నుంచి షూటింగ్ శరవేగంగా ప్రారంభం కాబోతుండగా.. ఈ సినిమా కోసం హైదరాబాద్ సమీపంలో 15 ఎకరాల్లో ఓ భారీ సెట్‌ను సిద్ధం చేశారు. ఇదిలావుంటే ఈ మూవీలో కథానాయికకు సంబంధించి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీలో హీరోయిన్‌గా అనుపమ పరమేశ్వరన్ నటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది. గతంలో శర్వానంద్, అనుపమ కలిసి శతమానం భవతి అనే సినిమాలో నటించారు. దిల్ రాజ్ నిర్మాణంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ జోడి మళ్లీ జత కడుతుండడంతో భారీ అంచనాలున్నాయి. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్ రాజన్.ఎస్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సమర్పణ: లక్ష్మి రాధామోహన్, నిర్మాణం: శ్రీసత్యసాయి ఆర్ట్స్.

# అలా చీప్ కామెంట్స్ ఎలా చేస్తారు

**సోషల్ మీడియా తీరుపై శేఖర్ మాస్టర్ ఆగ్రహం**

ఓ మహిళా డ్యాన్సర్ విషయంలో సోషల్‌మీడియాలో వచ్చే కామెంట్స్ తనని ఎంతో బాధించాయని ప్రముఖ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ తెలిపారు. నిజానిజాలు తెలుసుకోకుండా ఇలాంటి కామెంట్స్ ఎలా చేస్తుంటారని ప్రశ్నించారు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆయన పలు కాంట్రవర్సీల గురించి మాట్లాడారు. ఇలాంటివన్నీ చీప్‌గా అనిపిస్తున్నాయన్నారు. పలు టీవీ కార్యక్రమాలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించడం సరదాగా అనిపిస్తుందని.. ఎలాంటి టెన్షన్స్ ఉండవని ఆయన వెల్లడించారు. కొరియోగ్రాఫర్‌గా వర్క్ విషయంలో కాస్త ఒత్తిడి ఉంటుంది. కానీ, టీవీ కార్యక్రమాలకు వచ్చేసరికి అలా ఏమీ ఉండదు. జడ్జ్‌గా వ్యవహరించడం రిలాక్స్‌గా అనిపిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇటీవల ఓ డ్యాన్స్ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా డ్యాన్సర్ విషయంలో చాలా విమర్శలు ఎదు రయ్యాయి. నిజం చెప్పాలంటే, ఆ సీజన్‌లో పాల్గొన్న మిగిలిన వారితో పోలిస్తే ఆమె బాగా డ్యాన్స్ చేస్తుందనిపించింది. అందుకే ఆమెను మెచ్చుకున్నా. దానిని కొంతమంది తప్పుగా అర్థం



చేసుకున్నారు. టాలెంట్ ఉన్న వాళ్లను ప్రోత్సహించకూడదా? నా వల్లే ఆమె విజేత అయిందన్నారు. మా గురించి ఇష్టం వచ్చిన కామెంట్స్ చేశారు. సోషల్‌మీడియాలో నా పోస్టులకు ఆమె గురించి కామెంట్స్ పెట్టేవారు. ఆ సమయంలో నేను ఎంతో బాధపడ్డా. ఆ షో తర్వాత ఆమె ఎవరో కూడా నాకు తెలియదని ఆయన వెల్లడించారు. ఇండస్ట్రీలో ఒక ప్రముఖ కొరియోగ్రాఫర్‌తో తనకు పడదని వచ్చిన వార్తలపై మాట్లాడుతూ.. అందులో నిజం లేదన్నారు. అందరితోనూ తనకు సత్సంబంధాలు ఉన్నాయని చెప్పారు. మేమంతా మంచిగానే ఉంటాం. కలిసినప్పుడు మాట్లాడుకుంటాం. మేము సరదాగా మాట్లాడుకుంటున్న ఫొటోలు కూడా చాలా సందర్భాల్లో బయటకు వచ్చాయి. కాకపోతే, బయటవాళ్లు మాత్రం మా మధ్య ఏవో గొడవలు ఉన్నట్లు-మాట్లాడుకుంటున్నారంతే' అని శేఖర్ మాస్టర్ స్పష్టతనిచ్చారు.

# ధోనీని బ్లేమ్ చేయొద్దు!

- **సీఎస్కే జట్టు కూర్పుపై ధోనీకి సంబంధం లేదు**
- **మాజీ ప్లేయర్ సురేశ్ రైనా**

2025 ఐపీఎల్ చెన్నై సూపర్ కింగ్స్ పేలవ ప్రదర్శనతో ప్లేఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. తొమ్మిదింట్లో ఏడు ఓటములతో సీఎస్కే దాదాపు ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. అయితే సీఎస్కే జట్టు కూర్పు, వేలంలో ఆటగాళ్ల కొనుగోలుపై ఆ టీమ్ మాజీ ప్లేయర్ సురేశ్ రైనా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. మెగా వేలంలో సరైన ఆటగాళ్లను ఎంపిక చేసుకోవడంలో సీఎస్కే చురుగ్గా వ్యవహరించలేదని రైనా వ్యాఖ్యానించాడు. అయితే ధోనీ ఎప్పుడు కూడా వేలంలో పాల్గొనేవాడు కాదని గుర్తు చేశాడు.'కాశీ సర్‌కు అడ్మినిస్ట్రేషన్‌వలో 30ఏళ్లకు అనుభవం ఉంది. క్రికెట్ వ్యవహారాలు, ఆటగాళ్లను ఎలా కొనుగోలు చేయాలి, గ్రూప్‌ను ఎలా నిర్వహించాలనే విషయాలపై రూపా మేడమ్‌కు పట్టు ఉంది. అయితే ఈసారి మాత్రం ఎంపిక సరైన విధంగా ఉన్నట్లు అనిపించలేదు. ఇదే అందరి అభిప్రాయం. ధోనీ ఉన్నా కూడా ఇలా ఎందుకు జరిగిందని కొందరు అడుగుతారు. నిజాయతీగా చెప్పాలంటే నేను ఎప్పుడు కూడా వేలంలో పాల్గొనలేదు. ఆ చర్చల్లో భాగం కాలేదు. ఎప్పుడైనా సరే నేను రిటైన్ చేసుకున్న ప్లేయర్ల గురించే మాట్లాడేవాడిని. ధోనీ కూడా తన నిర్ణయం చెప్పేవాడు. కానీ వేలంలో ఎప్పుడూ భాగం కాలేదు"కోర్ గ్రూప్‌లోని సభ్యులే వేలంలో పాల్గొంటారు. వేలానికి ధోనీ హాజరుకాడు. ఓ నలుగైదుగురు పేర్లను మాత్రమే సూచిస్తాడు. ఎవరిని రిటైన్ చేసుకోవాలో చెబుతాడు. 43 ఏళ్ల వయసులో అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన ధోనీ కష్టపడితే మిగిలిన పది మంది ఏం చేస్తున్నారు? అందులో కొందరికి రూ.18 కోట్లు, రూ.17 కోట్లు, రూ.12



కోట్లు దక్కాయి. మేనేజ్‌మెంట్ నమ్మి అవకాశం ఇచ్చినప్పుడు సద్వినియోగం చేసుకోవాలి. కానీ, పదే పదే అదే తప్పులతో ఫెయిల్ అవ్వడం చూస్తున్నాం' అని రైనా పేర్కొన్నాడు.అలాగే ధోనీ ఉన్నప్పటికీ మిగిలిన ఆటగాళ్లు రాణిస్తేనే గెలవడం సాధ్యమని పేర్కొన్నాడు. కాగా, ఈ సీజన్?లో చెన్నై ఇప్పటివరకు 9 మ్యాచ్?లు ఆడగా, కేవలం రెండే విజయాలు నమోదు చేసింది. 4 పాయింట్లతో పట్టికలో అట్టడుగు స్థానంలో కొనసాగుతోంది.

## తొలిసారి సొంతగడ్డపై 4 మ్యాచ్‌లు ఓడిపోయింది

ఐదుసార్లు చాంపియన్స్ చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్ లోనూ తడబాటు చూపిస్తోంది. 2023లో చివరిసారిగా చాంపియన్ గా నిలిచిన ఈ జట్టు.. గతేడాది ఐదో స్థానంలో నిలిచి, త్రుటిలో ప్లే ఆఫ్ చాన్స్ పోగొట్టుకుంది. గతేడాది జరిగిన మెగావేలంలో కొత్త జోష్ తో కనిపించిన సీఎస్కే.. ఆ జోరును టోర్నీలో చూపించడంలో విఫలమైంది. ఇప్పటివరకు తొమ్మిది మ్యాచ్ లు ఆడి, కేవలం రెండింటిలోనే గెలిచింది. ఏడు మ్యాచ్ ల్లో ఓడిపోయి, ప్లే ఆఫ్ అవకాశాలను క్లిష్టం చేసుకుంది. అద్భుతం జరిగితేనే చెన్నై ప్లే ఆఫ్స్ కు చేరుకునే అవకాశముంది. ఇక వేలంలో సరైన ఆటగాళ్లను తీసుకోకపోవడంతోనే సీఎస్కే ఓటమిపాలైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై తాజాగా ఆ జట్టు కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ కూడా వ్యాఖ్యానించాడు. టోర్నీ ఆరంభంలో సరైన ఆటగాళ్లను పిక్ చేయక పోవడంతోనే ఓటములు ఎదురయ్యాయని వాపోయాడు. ఈ సీజన్ లో దేశవాళీ సీనియర్ ప్లేయర్లయిన రాహుల్ త్రిపాఠి, దీపక్ హూడా, విజయ్ శంకర్ లను తీసుకుంది. అలాగే రవిచంద్రన్ అశ్విన్ కూడా పునరాగమనం చేశాడు.

వీరంతా సత్తా చాటడంలో విఫలమయ్యారు. ఏ ఒక్కరూ తమ దైన శైలిలో మ్యాచ్ విన్నింగ్స్ ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. వరుస ఓటములు ఎదురైనా కొత్త ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వకపోవడం కూడా ప్రభావం చూపించింది. అంతా అయిపోయాక, షేక్ రషీద్, ఆయుష్ మాత్రే, డెవాల్డ్ బ్రెవిస్ లాంటి ఆటగాళ్లను చాన్స్ లివ్వడం, వాళ్లు నిరూపించుకోవడం అంతా చూశారు. సరైన గేమ్ ప్లానింగ్ లేకపోవడంతోనే సీఎస్కే ఓటమి పాలైంది. సొంతగడ్డపై అత్యంత బలమైన జట్లలో సీఎస్కే ఒకటి, దశాబ్దానికిపైగా కొన్ని జట్లు అక్కడ విజయం సాదించలేక పోయాయి. అయితే ఈ సీజన్ లో మాత్రం ఈ రికార్డుకు చెల్లు చీటీ పడింది. 17 ఏళ్ల తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, 15 ఏళ్ల తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్, 12 ఏళ్ల తర్వాత సన్ రైజర్స్ హైదరాబాద్ చేపాక్ లో తొలి విజయం సాదించి, చెన్నై కోటను బద్దలు కొట్టాయి. ఇక ఈ సీజన్ లో గాయాలతో సతమతమవడం కూడా జట్టును దెబ్బ తీసింది. గాయంతో రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ దూరమవ్వడం, మోకాలి గాయంతోనే తాజా కెప్టెన్ ఎంఎస్ ధోనీ ఆడటం, విదేశీ ప్లేయర్లు రచిన్ రవీంద్ర, డేవన్ కాన్వే, శామ్ కరన్ విఫలం కావడం దెబ్బ తీసింది. ఇక ఇప్పటికే ఏడు మ్యాచ్ లు ఓడిన చెన్నై, మిగతా 5 మ్యాచ్ ల్లో విజయం సాధిస్తే, ఏదైనా చిన్న అవకాశం ఉండొచ్చు. అయితే దానికి చాలా సమీకరణాలు కలిసి రావాలి. ఏదేమైనా అసలు తప్పు ఎక్కడ జరిగిందో విశ్లేషించుకుని, తర్వాత ఏడాది బలంగా రావాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## బన్నీకి రౌడీబ్రాండ్ గిఫ్ట్‌లు

**థాంక్యూ మైడియర్ అంటూ అల్లు అర్జున్ రిప్లై**

అల్లు అర్జున్, విజయ్ దేవరకొండల మధ్య మంచి బాండింగ్ ఉన్న సంగతి తెలిసిందే! ఫ్యాన్స్‌లో ఇద్దరికీ మంచి క్రేజ్ కూడా ఉంది. సమ యం కుదిరిన ప్రతిసారీ ఒకరిపై ఒకరు అభిమానాన్ని చాటుకుంటూ ఉంటారు. తాజాగా అల్లు అర్జున్‌కు విజయ్ దేవరకొండ ఓ గిఫ్ట్ అందించారు. జయ్ దేవరకొండ రౌడీ బ్రాండ్ స్టోర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా బన్నీకి రౌడీ బ్రాండ్ డ్రెస్‌లను, పిల్లల కోసం కొన్ని బర్గర్‌లను పంపారు. దీనికి సంబంధించిన ఫొటోను పంచుకున్న బన్నీ 'మై స్వీట్ బ్రదర్.. ఎప్పుడూ నువ్వు సర్‌ప్రైజ్ చేస్తుంటావు. సో స్వీట్' అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేశారు. ఇంతకుముందు కూడా అల్‌ల్లు అర్జున్‌కు విజయ్ గిఫ్ట్‌లు పంపిన విషయం తెలిసిందే. 'పుష్ప 2' రిలీజ్ సందర్భంగా 'పుష్ప' పేరుతో ఉన్న టీ- షర్ట్‌లను పంపారు. వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. 'నా స్వీట్ బ్రదర్.. నీ ప్రేమకు కృతజ్ఞతలు' అని బన్నీ పేర్కొన్నారు. 'లవ్ యూ అన్నా.. మన సంప్రదాయాలు కొనసాగుతాయని విజయ్ సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం బన్నీ అట్లీ దర్శకత్వంలో ఓ భారీ సినిమా చేస్తున్నారు. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

## అమ్మా,నాన్నల విడాకులు తీవ్రంగా కలచివేసింది

**నటి శృతిహాసన్ మనోగతం**

తల్లిదండ్రులు విడిపోతే పిల్లల జీవితాలు దుర్భరంగా మారుతాయి. ఒక్కోసారి తలకిందులవుతాయి. ముఖ్యంగా సినిమాపరిశ్రమలో విడాకుల వ్యవహారాలు చాలానే ఉన్నాయి. అందులో కమలహాసన్, సారికల ఎపిసోడ్ కూడా ఉంది. వారి కూతురే శృతిహాసన్. కమల్‌హాసన్ కుమార్తెగా ఇండస్ట్రీక్రి పరిచయమై తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి శ్రుతి హాసన్ సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ తాను ఎప్పుడూ దాన్ని దృష్టిలో పెట్టుకోలేదని తాజాగా వెల్లడించారు. ఇండస్ట్రీక్రి రావడానికి ముందు ఎన్నో విషయాలు తెలుసుకున్నట్లు తెలిపారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి తన చిన్ననాటి విషయాలు పంచుకున్నారు. తన తల్లిదండ్రులు విడాకులు తీసుకున్న సమయంలోనే తాను జీవిత పాఠం నేర్చుకున్నట్లు చెప్పారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609